



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 141 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం గురువారం 2 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 141 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM THU 2 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur




## ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం.. పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

- ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం
- సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు
- స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పణ
- వేదమంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా జరిగిన వేడుక
- కల్యాణాన్ని వీక్షించేందుకు భారీగా తరలివచ్చిన భక్తులు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం బుధవారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు, తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ ఈ వేడుక అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా సాగింది. ఈ దివ్య కల్యాణ మహోత్సవం కోసం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. విద్యుత్ దీపాల కాంతులతో ఆలయ ప్రాంగణం దేదీప్యమానంగా వెలిగిపోయింది. వేలాది మంది భక్తులు ఈ అపురూప ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు తరలివచ్చారు. రామనామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. పండితులు సంప్రదాయబద్ధంగా కల్యాణ ఘట్టాన్ని నిర్వహించి, భక్తులకు స్వామివారి ఆశీస్సులు అందజేశారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో

- మిగతా2లో

## ఇరాన్ గత పాలకుడి కంటే ఇతను కొంచెం నయం



- కాల్పుల విరమణ కోసం ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అభ్యర్థించారని ట్రంప్ వెల్లడి
- అతడికి తక్కువ తీవ్రవాద భావజాలం, ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని వివరణ
- హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిస్తేనే కాల్పుల విరమణపై పరిశీలన అని షరతు
- షరతులు అంగీకరించకుంటే ఇరాన్‌ను నామరూపాల్లేకుండా చేస్తామని హెచ్చరిక
- మళ్లీ రాతియుగానికి పంపిస్తాం అంటూ పోస్ట్

- మిగతా2లో



## అమరావతిపై చంద్రబాబుది డ్రామా.. ఇదే మా ప్లాన్ బీ

- అమరావతిపై అసెంబ్లీ తీర్మానం ఒక డ్రామా అన్న జగన్
- రాజధానిపై ప్లాన్-బీ ప్రతిపాదించిన మాజీ సీఎం
- మచిలీపట్నం-విజయవాడ-గుంటూరుతో 'మావిగన్' కారిడార్ సూచన
- సీఎం, మంత్రులు హైదరాబాద్‌కు షటిల్ సర్వీస్ చేస్తున్నారంటూ విమర్శ
- అమరావతి పేరిట లక్షల కోట్ల దోపిడీకి ప్లాన్ చేస్తున్నారని ఆరోపణ

- మిగతా2లో

## ఏపీ ప్రజలకు అభినందనలు.. కానీ మా సంగతేంటి?

- అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడాన్ని స్వాగతిస్తున్నాం... కానీ!: పొన్నం ప్రభాకర్
- బిల్లుకు చట్టబద్ధత నేపథ్యంలో ఏపీ ప్రజలకు అభినందనలు తెలిపిన మంత్రి
- అయితే కేంద్రం తెలంగాణకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని విమర్శ
- ఒక రాష్ట్రానికి చట్టబద్ధత కల్పిస్తూ, మరో రాష్ట్రానికి హామీలు విస్మరించడం సరికాదన్న మంత్రి



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఏర్పాటుకు చట్టబద్ధత కల్పిస్తూ లోక్ సభలో బిల్లు ఆమోదించడాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఇదే సమయంలో ఆయన కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.తెలంగాణ రాష్ట్రానికి విభజన సందర్భంగా ఇచ్చిన హామీల

- మిగతా2లో

# అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్ సభ ఆమోదం

## నేడు రాజ్యసభ ముందుకు బిల్లు

- ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత
- పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- చర్చ నుంచి వాకౌట్ చేసిన వైసీపీ ఎంపీలు
- నేడు రాజ్యసభ ముందుకు రానున్న బిల్లు
- రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారనున్న బిల్లు





పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే కీలక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ బుధవారం 'ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం సవరణ బిల్లు-2026'ను సభలో ప్రవేశపెట్టారు. చర్చ అనంతరం, ఈ బిల్లు ఆమోదం పొందినట్లు ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లుపై సభలో సుమారు రెండు గంటల పాటు సుదీర్ఘ చర్చ జరిగింది. తెలుగుదేశం, బీజేపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీలు బిల్లుకు మద్దతు పలకగా, వైసీపీ ఎంపీలు చర్చ మధ్యలో సభ నుంచి వాకౌట్ చేశారు. 2024 జూన్ 2 నుంచి ఈ సవరణ వర్తించేలా బిల్లులో పొందుపరిచారు. ఈ చట్ట సవరణతో రాష్ట్రానికి అమరావతి ఏకైక రాజధానిగా చట్టపరమైన భద్రత లభిస్తుంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, "అమరావతి రైతుల కన్నీళ్ల మీద ఈ చట్టం నిర్మాణమైంది. ఇది ఆంధ్ర ప్రజల కలల రాజధాని" అని అన్నారు. బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ, "అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగానే ఉంటుంది" అని స్పష్టం చేశారు.లోక్‌సభ ఆమోదం పొందిన ఈ బిల్లు నేడు గురువారం (ఏప్రిల్ 2) రాజ్యసభ ముందుకు వెళ్లనుంది. పెద్దల సభలో కూడా ఆమోదం పొందితే, రాష్ట్రప తి ఆమోదంతో చట్టంగా మారనుంది. దీం తో గతంలో వచ్చిన మూడు రాజధానుల ప్రతిపాదనకు చట్టపరంగా తెరపడినట్లవుతుంది.



## అనిల్ అంబానీ చుట్టూ బిగుసుకుంటున్న ఉచ్చు...

### తాజాగా కేసు నమోదు చేసిన సీబీఐ

- ఎల్ఐసీకి రూ.3,750 కోట్ల నష్టం కలిగించారన్న ఆరోపణలు
- రిలయన్స్ కమ్యూనికేషన్స్, అనిల్ అంబానీపై సీబీఐ కేసు నమోదు
- తప్పుడు సమాచారంతో రూ.4,500 కోట్ల ఎన్‌సీడీలు విక్రయించారని ఫిర్యాదు
- ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక ఆధారంగా ఫిర్యాదు చేసిన ఎల్ఐసీ
- ఇప్పటికే పలు బ్యాంకుల మోసం కేసులను ఎదుర్కొంటున్న ఆర్‌కామ్

- మిగతా2లో

## హిట్ అండ్ రన్ నేరాల కంటే ఘోరంగా ఓ పార్టీ రాజకీయాలు చేస్తోంది



- వింజమూరు సభలో వైసీపీని టార్గెట్ చేసిన సీఎం చంద్రబాబు
- కళ్లార్పకుండా అసత్యాలు ప్రచారం చేస్తోందని ఆగ్రహం
- నెల్లూరు జిల్లాలో పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తామని హామీ
- గోదావరి పుష్కరాల్లోగా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడి
- చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం ప్రారంభం

పెన్ పవర్ డెస్క్:వైసీపీ తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు పరోక్షంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హిట్ అండ్ రన్ నేరాల కంటే ఘోరంగా ఓ పార్టీ రాజకీయాలు చేస్తోందని, కళ్లార్పకుండా అసత్యాలు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. నెల్లూరు జిల్లా వింజమూరులో జరిగిన 'పేదల సేవలో'

- మిగతా2లో



## ఇరాన్ మిస్సైళ్లు యూరప్‌ను కూడా తాకగలవు

- యూరప్‌ను తాకగల క్షిపణులను ఇరాన్ అభివృద్ధి చేసిందన్న రూబియో
- అణుబాంబు తయారీకి ఇరాన్ అత్యంత సమీపంలో ఉందని వెల్లడి
- ఇరాన్‌పై సైనిక చర్య విజయవంతంగా సాగుతోందన్న అమెరికా
- చర్చలకు సిద్ధమేనని, కానీ షరతులు వర్తిస్తాయని స్పష్టం
- హోర్ముజ్ జలసంధిలో జోక్యం చేసుకోవద్దని ఇరాన్‌కు హెచ్చరిక

- మిగతా2లో

## తేయాకు ఆకులు కోసి, కార్మికులతో సెల్ఫీ దిగిన ప్రధాని నరేంద్రమోదీ

- అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అసోంలో పర్యటించిన ప్రధాని మోదీ
- తేయాకు తోటను సందర్శించి మహిళా కార్మికులతో కలిసి ఆకులు కోసిన వైనం
- గోగాముఖ్‌లో జరిగిన బహిరంగ సభకు హాజరు
- అసోంలో బీజేపీ హ్యాట్రిక్ సాధిస్తుందని ధీమా
- రాహుల్ గాంధీకి వందోసారి ఓటమి తప్పదని వ్యాఖ్యలు

- మిగతా2లో



## జగన్ వ్యాఖ్యలన్నీ అబద్ధాలే.. అమరావతిపై మంత్రి నారాయణ సమగ్ర వివరణ

- అమరావతి నిర్మాణ ఖర్చుపై జగన్ చెప్పేవన్నీ అబద్ధాలని ఖండన
- ప్రజాధనం ఒక్క పైసా లేకుండానే అమరావతి నిర్మాణం అని స్పష్టీకరణ
- అమరావతి ఆర్థిక రాజధానిగా రాష్ట్రానికి ఆదాయం తెస్తుందని వెల్లడి
- 2028 ఆగస్టు నాటికి రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని ధీమా

- మిగతా2లో



## ఎడిటర్ వ్యూ

# అమరావతికి ఓకే.. కానీ, కండీషన్స్ అప్లై

రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు గాను ఏపీ పునర్విభజన చట్టానికి సవరణలు చేసేందుకు లోక్ సభ ఆమోదముద్ర వేసింది. అధికార, విపక్షాలు అన్నీ ఈ చట్ట సవరణకు మద్దతు తెలపడంతో మూజువాణి ఓటుతోనే లోక్ సభ ఆమోదముద్ర వేసినట్లైంది. అయితే సభలో ఈ అంశంపై మాట్లాడిన వివిధ పార్టీలు బిల్లుకు మద్దతు చెబుతూనే కొన్ని అభ్యంతరాలు లేవనెత్తడం విశేషంగా వ్యాఖ్యానిస్తున్నారు. ప్రధానంగా బిల్లును యథాతథంగా ఆమోదించలేమంటూ వాకౌట్ చేసిన వైసీపీతోపాటు బిల్లును సమర్థించిన కాంగ్రెస్, ఎస్పీ తదితర పార్టీలు కొన్ని కీలకసూచనలు చేశాయి.రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన రైతులకు ముందుగా న్యాయం చేయాలని వివిధ పార్టీలు సూచించాయి. ప్రధానంగా వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ రాజధాని నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారు? రైతులకు అభివృద్ధి చేసి ఇస్తామన్న ప్లాట్లు ఎప్పుడిస్తారు? రైతులు ఎలా న్యాయం చేస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజధాని మొదటి దశ నిర్మాణం పూర్తికాకుండానే అదనపు భూ సమీకరణకు ఎందుకు వెళుతున్నారో స్పష్టం చేయాలని కోరారు.ఇక మిథున్ రెడ్డి తర్వాత సభలో మాట్లాడిన కాంగ్రెస్, సమాజ్ వాది ఎంపీలు సైతం అమరావతి బిల్లును సమర్థిస్తూనే కొన్ని సూచనలు చేశారు. ప్రధానంగా సమాజ్ వాది పార్టీకి చెందిన ఎంపీ ధర్మేంద్ర యాదవ్ వ్యాఖ్యలు ఆసక్తికర చర్చకు దారితీశాయి. రాజధాని అమరావతి బిల్లును తాము సమర్థిస్తున్నామని, అయితే రాజధానిగా విశాఖను ఎంపిక చేస్తే బాగుండేదని ధర్మేంద్ర యాదవ్ వ్యాఖ్యానించారు. అదేవిధంగా తమ పార్టీ రైతుల పక్షపాతి అని పేర్కొంటూ రాజధాని రైతులకు తక్షణ న్యాయం చేయాలని సమాజ్ వాది తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ నేత మాణిక్కం ఠాగూర్ సైతం రాజధానిగా అమరావతికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఎవరూ ఏపీకి అన్యాయం చేయాలని చూసినా తమ పార్టీ అంగీకరించదని తేల్చిచెప్పారు. అయితే రాజధాని రైతులకు న్యాయం చేయడం విస్మరించొద్దని సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ ఎంపీలు రఘురామిరెడ్డి, గడ్డం వంశీకృష్ణ సైతం రాష్ట్ర పునర్విభజన సవరణ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్నారు. విభజన హామీలను నెరవేర్చాలని వంశీకృష్ణ కోరగా, ఖమ్మంజిల్లాకు చెందిన గ్రామాలను తిరిగి తెలంగాణకు వదిలేయాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి వ్యాఖ్యానించారు. మొత్తానికి రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే విషయంలో అన్నిపార్టీలు ఒకే మాటపై నిలబడినా, రాజధాని రైతుల విషయంలో విపక్షం కొంచెం గట్టిగా మాట్లాడటం ప్రత్యేకంగా నిలిచిందని అంటున్నారు.

# హిట్ అండ్ రన్ నేరాల కంటే ఘోరంగా ఓ పార్టీ రాజకీయాలు చేస్తోంది

- మొదటి పేజి తరువాయి

కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు.

**హిట్ అండ్ రన్ కంటే దారుణం**

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ విషయంలో వైసీపీ అసత్యాలు ప్రచారం చేస్తోందని చంద్రబాబు ఆరోపించారు. 2018-19లోనే తమ ప్రభుత్వం రూ.285 కోట్లతో హార్బర్ నిర్మాణానికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు ఆ వాస్తవాలను వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కృష్ణపట్నం పోర్టును వాణిజ్యపరంగా మార్చినప్పుడు నాటి కాంగ్రెస్ పాలకులు పట్టించుకోలేదని అన్నారు.

కూటమి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు మత్స్యకారులకు ఎన్నడూ అన్యాయం చేయరని భరోసా ఇచ్చారు. ఏపీ జలాల్లోకి తమిళనాడు మత్స్యకారులు వచ్చి వేట చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని నెల్లూరు, తిరుపతి కలెక్టర్లకు వేదిక నుంచే చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**సంక్షేమ పథకాల వెల్లువ**

ప్రజలపై ఉన్న అభిమానంతోనే తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని చంద్రబాబు తెలిపారు. ప్రతి నెలా రూ.2,750 కోట్లను కేవలం పెన్షన్ల కోసమే వ్యయం చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని, పొరుగున ఉన్న తమిళనాడులో కేవలం రూ.1000 మాత్రమే ఇస్తున్నారని పోల్చి చెప్పారు. 'తల్లికి వందనం' కింద గత ఏడాది అందించిన ఆర్థిక సాయాన్ని మళ్లీ జూన్‌లో ఆడబిడ్డల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించారు. 'దీపం 2.0' పథకం కింద ఏటా మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామని, త్వరలోనే పైపులైన్ల ద్వారా ఇంటింటికీ గ్యాస్ సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు.

**అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యం**

సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధికి కూడా తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.1300 కోట్లు అడ్వాన్స్‌గా ఇచ్చిందని, గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని, రామాయపట్నం, దుగరాజపట్నం వంటి పోర్టులు రానున్నాయని తెలిపారు.

ఉదయగిరిలో డ్రోన్లు, మానవ రహిత విమానాల తయారీ పరిశ్రమ రాబోతోందని, పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా మారిందని అన్నారు. ఇఫ్కో సెజ్ ద్వారా 80 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పారు.

**సుపరిపాలన - చేనేతలకు వరం**

సుపరిపాలన అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ మహాయజ్ఞానికి ఎవరు ఆటంకం కలిగించినా సహించేది లేదని, ప్రభుత్వ సేవల్లో లోపాలుంటే ఆకస్మిక తనిఖీలు చేస్తానని హెచ్చరించారు. డిసెంబరు నాటికి 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద 93 వేల చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, 11,443 పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఇందుకోసం రూ.153 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అనంతరం, లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందించారు. ఈ సందర్భంగా చేనేతలు సీఎంను నూలు దండతో సత్కరించారు.

# తేయాకు ఆకులు కోసి, కార్మికులతో సెల్ఫీ దిగిన ప్రధాని నరేంద్రమోదీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అసోంలోని దిబ్రుగఢ్ జిల్లాలోని ఒక తేయాకు తోటను సందర్శించారు. అక్కడి మహిళా కార్మికులతో కలిసి తేయాకు ఆకులను కోశారు. వారితో సెల్ఫీలు దిగారు. ఈ ఫొటోలను మోదీ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. పలువురు కార్మికులు మోదీతో సెల్ఫీ దిగేందుకు ఆసక్తి చూపించారు. మోదీ రాక నేపథ్యంలో గిరిజన కార్మికులు సంప్రదాయ నృత్యంతో ఆయనకు స్వాగతం పలికారు.

**బహిరంగ సభలో రాహుల్ గాంధీపై విమర్శలు**

అసోం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గోగముఖ్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అసోంలో బీజేపీ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ యువరాజు రాహుల్ గాంధీకి వందోసారి ఓటమి తప్పదని ఎద్దేవా చేశారు.అసోం మాజీ సీఎం శర్బానంద సోనోవాల్, ప్రస్తుత ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విభజన విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. అసోంలో ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఆదివాసీల హక్కులను కాపాడుతామని హామీ ఇచ్చారు.

# అమరావతిపై చంద్రబాబుది డ్రామా.. ఇదే మా ప్లాన్ బీ

అమరావతి రాజధాని నిర్మాణంపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతిని రూ.2 లక్షల కోట్ల భారీ ఆర్థిక కుంభకోణంగా అభివర్ణించిన ఆయన, దీనికి ప్రత్యామ్నాయంగా 'ప్లాన్ బి' పేరుతో 'మావిగన్' (మ×వి×గు) అనే కొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు నగరాలను కలుపుతూ ఈ రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయవచ్చని ఆయన సూచించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈరోజు మీడియాతో మాట్లాడారు.

**ఏమిటీ 'మావిగన్' ప్లాన్?**

జగన్ వివరించిన 'మావిగన్' ప్రణాళిక ప్రకారం, మచిలీపట్నం నుంచి విజయవాడ (70 కి.మీ.), విజయవాడ నుంచి గుంటూరు (40 కి.మీ.) వరకు విస్తరించి ఉన్న 110 కిలోమీటర్ల కారిడార్‌ను రాజధాని ప్రాంతంగా ప్రకటించాలి. ఈ ప్రాంతంలో ఇప్పటికే 35-40 లక్షల జనాభా నివసిస్తోందని, జాతీయ రహదారి వంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయని జగన్ గుర్తుచేశారు. అమరావతికి ప్రతిపాదించిన రూ.2 లక్షల కోట్లలో కేవలం 10% నిధులు, అంటే రూ.20,000 కోట్లతో ఈ ప్రాంతంలో రింగ్ రోడ్లు, ఇతర అనుసంధాన మార్గాలు ఏర్పాటు చేస్తే, ఇది సహజంగానే ఒక మెగాసిటీగా, అభివృద్ధి కేంద్రంగా మారుతుందని ఆయన వివరించారు. తన హయాంలో మచిలీపట్నం పోర్టు పనులు ప్రారంభించామని, దానివల్ల ఈ ప్రాంతానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే అభివృద్ధి చెందిన ఈ ప్రాంతంలో అవినీతికి ఆస్కారం తక్కువ కాబట్టే, ప్రస్తుత ప్రభుత్వం ఈ ప్రణాళికను పక్కన పెట్టిందని ఆరోపించారు.

**అమరావతి.. అవినీతి రాజధాని**

అమరావతిని 'అవినీతి రాజధాని'గా జగన్ అభివర్ణించారు. చంద్రబాబు ప్రభుత్వమే కేంద్రానికి, బ్యాంకులకు ఇచ్చిన లెక్కల ప్రకారం, అమరావతిలో కేవలం రోడ్లు, కరెంట్, డ్రైనేజీ వంటి కనీస వసతులకే ఎకరానికి రూ.2 కోట్లు ఖర్చవుతుందని తెలిపారు. ఈ లెక్కన 50,000 ఎకరాలకు రూ.1 లక్ష కోట్లు, లక్ష ఎకరాలకు రూ.2 లక్షల కోట్లు అవసరమవుతాయని, ఇది రాష్ట్రాన్ని దివాళా తీయించడానికేనని విమర్శించారు. చంద్రబాబు తన గత, ప్రస్తుత పాలనలో కలిపి ఏడేళ్లలో కేవలం రూ.8,000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, ఈ వేగంతో ప్రాజెక్టు పూర్తి చేయడానికి ఎన్ని దశాబ్దాలు పడుతుందని ప్రశ్నించారు.నిర్మాణ వ్యయాల్లో భారీ అవినీతి జరుగుతోందని జగన్ ఆరోపించారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో ఐదు నక్షత్రాల సౌకర్యాలతో ఫ్లాట్ నిర్మించడానికి చదరపు అడుగుకు రూ.4,500 ఖర్చయితే, అమరావతిలో రూ.11,000 నుంచి రూ.14,000 వరకు చూపిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఉచితంగా ఇసుక, భూమి, జీఎస్టీ మినహాయింపులు ఇస్తున్నా ఇంత భారీ వ్యయం ఎందుకని నిలదీశారు. టవర్ల నిర్మాణం, ఫ్లైఓవర్ల వ్యయాన్ని ఇతర నగరాలతో పోల్చి, భారీ వ్యత్యాసాలను ఎత్తిచూపారు. అమరావతిలో కిలోమీటర్ ఫ్లైఓవర్‌కు రూ.170 కోట్లు చూపిస్తుంటే, తన హయాంలో విజయవాడ బెంజ్ సర్కిల్‌లో కేవలం రూ.35 కోట్లతో పూర్తి చేశామన్నారు. ఢిల్లీలోని కొత్త పార్లమెంట్, తెలంగాణ సచివాలయం కన్నా ఏపీ అసెంబ్లీ, హైకోర్టుల నిర్మాణ వ్యయాలు ఎక్కువగా ఉండటాన్ని ఆయన తప్పుపట్టారు.సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ కుటుంబాలు హైదరాబాద్‌లోనే ఉంటున్నాయని, వారు అమరావతికి కేవలం షటిల్ సర్వీస్ చేస్తున్నారని జగన్ ఎద్దేవా చేశారు. 2014 నుంచి ఇప్పటివరకు సుదీర్ఘకాలం పాలనలో ఉన్న చంద్రబాబు అమరావతికి ఏం చేశారని, రైతులకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. అమరావతిపై తీర్మానం పేరుతో అసెంబ్లీలో చంద్రబాబు కొత్త డ్రామా ఆడారని, సభను కేవలం తనను, వైసీపీని దూషించడానికి వాడుకున్నారని విమర్శించారు. అమరావతిపై ఉన్న శ్రద్ధ వల్ల విద్యా దీవెన, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా, కర్నూలును న్యాయ రాజధానిగా చేయాలన్నదే తమ విధానమని పునరుద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చాక అమరావతి కుంభకోణంపై పూర్తిస్థాయి విచారణ జరిపి, దోషులను శిక్షిస్తామని జగన్ హెచ్చరించారు.

# ఇరాన్ గత పాలకుడి కంటే ఇతను కొంచెం నయం

అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్ కొత్త నాయకత్వం తమతో కాల్పుల విరమణ కోరిందని వెల్లడించారు. అయితే, తాము అందుకు అంగీకరించాలంటే కీలకమైన హర్మూజ్ సముద్ర మార్గంపై తమ షరతులకు ఒప్పుకోవాల్సి ఉంటుందని అన్నారు. అంతవరకు సైనిక ఒత్తిడి కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం సోషల్ మీడియా వేదికగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "గత పాలకుడితో పోల్చితే ఇరాన్ నూతన పాలకుడు (సుప్రీం లీడర్) కొంచెం నయం అనిపిస్తున్నాడు. అతడికి తక్కువ తీవ్రవాద భావజాలం, ఎక్కువ తెలివితేటలు ఉన్నాయి. ఇప్పుడతను అమెరికాతో కాల్పుల విరమణ కోరారు!" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. హర్మూజ్ జలసంధిని స్వేచ్ఛగా, సురక్షితంగా తెరిచి ఉంచినప్పుడు మాత్రమే కాల్పుల విరమణ ప్రతిపాదనను పరిశీలిస్తామని ఆయన తేల్చిచెప్పారు. ప్రపంచ ఇంధన రవాణాలో హర్మూజ్ జలసంధి అత్యంత కీలకమైనది కావడంతో కాల్పుల విరమణకు ట్రంప్ ఈ అంశాన్ని ముందుకు తెస్తున్నారు. ఈ షరతులను నెరవేర్చే వరకు ఇరాన్‌పై సైనిక చర్యలను మరింత తీవ్రతరం చేస్తామని ట్రంప్ తన పోస్ట్‌లో హెచ్చరించారు. "మాటవినకుంటే ఇరాన్‌ను నామరూపాల్లేకుండా చేస్తాం లేదా వారు చెప్పినట్లుగా మళ్లీ రాతియుగానికి పంపిస్తాం!" అని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కూడా విలేకరులతో మాట్లాడుతూ, ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు, ఒత్తిడిని కొనసాగించేందుకు తమ బలగాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రవాణాను కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# అనిల్ అంబానీ చుట్టూ బిగుసుకుంటున్న ఉచ్చు... తాజాగా కేసు నమోదు చేసిన సీబీఐ

పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ, ఆయన సంస్థ రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) చుట్టూ ఉచ్చు మరింత బిగుస్తోంది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ)కి రూ.3,750 కోట్ల మేర నష్టం కలిగించారన్న ఆరోపణలపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) బుధవారం కేసు నమోదు చేసింది. ఈ కేసులో అనిల్ అంబానీ, ఆర్‌కామ్‌తో పాటు కొందరు గుర్తుతెలియని ప్రభుత్వ ఉద్యోగులు, ఇతరులను నిందితులుగా చేర్చారు.ఎల్ఐసీ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదు చేసినట్లు సీబీఐ ఒక ప్రకటనలో తెలిపింది. కుట్ర, మోసం, నిధుల దుర్వినియోగం వంటి అభియోగాలతో పాటు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఆర్‌కామ్ ఆర్థిక పరిస్థితిపై తప్పుడు సమాచారం ఇచ్చి, ఆస్తులకు మించిన భద్రత ఉందని నమ్మించి, రూ.4,500 కోట్ల విలువైన నాన్-కన్వర్టిబుల్ డిబెంచర్లను (ఎన్‌సీడీ) ఎల్ఐసీకి మోసపూరితంగా అంటగట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

బీడీవో ఇండియా ఎల్ఎల్‌పీ అనే సంస్థ 2020 అక్టోబర్ 15న ఇచ్చిన ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికను ఎల్ఐసీ తన ఫిర్యాదుకు ఆధారంగా చూపింది. బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి సేకరించిన నిధులను దుర్వినియోగం చేయడం, అనుబంధ సంస్థల ద్వారా నిధులను దారి మళ్లించడం, నకిలీ బిల్లులతో నిధులు పొందడం వంటి అనేక అక్రమాలకు ఆర్‌కామ్ పాల్పడినట్లు ఆడిట్‌లో తేలింది.ఆర్‌కామ్, అనిల్ అంబానీపై సీబీఐ కేసులు నమోదు చేయడం ఇది మొదటిసారి కాదు. ఇప్పటికే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) నేతృత్వంలోని పలు బ్యాంకులను మోసం చేశారన్న ఆరోపణలపై మూడు కేసులు నమోదయ్యాయి. ఎస్‌బీఐకి రూ.2,929.05 కోట్లు నష్టం కలిగించారన్న కేసులో సీబీఐ అధికారులు అనిల్ అంబానీని ఢిల్లీలో రెండు రోజుల పాటు విచారించారు కూడా. ఎస్‌బీఐతో పాటు పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి పలు బ్యాంకులు కూడా ఆర్‌కామ్‌పై ఫిర్యాదులు చేశాయి. ప్రస్తుతం ఈ కేసులన్నింటిపైనా దర్యాప్తు కొనసాగుతోందని సీబీఐ వెల్లడించింది.

# ఇరాన్ మిస్సైళ్లు యూరప్‌ను కూడా తాకగలవు

యూరప్‌లోని సుదూర ప్రాంతాలను సైతం తాకగల క్షిపణులను ఇరాన్ అభివృద్ధి చేసిందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా చేపట్టిన సైనిక చర్యను సమర్థిస్తూ, ఇరాన్ ఆయుధ కార్యక్రమాలతో ప్రపంచానికి పెను ముప్పు ఉందని ఆయన హెచ్చరించారు.

ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో రూబియో మాట్లాడుతూ, ఇరాన్ ఇటీవల ప్రయోగించిన క్షిపణులు తమ అంచనాలకు మించిన సామర్థ్యాన్ని ప్రదర్శించాయని తెలిపారు. "ఆ క్షిపణులు యూరప్‌లోని చాలా ప్రాంతాలకు చేరగలవు" అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో అమెరికా ప్రధాన భూభాగాన్ని కూడా లక్ష్యంగా చేసుకునే దీర్ఘశ్రేణి క్షిపణుల తయారీకి ఇరాన్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఇరాన్ క్షిపణి, అణు కార్యక్రమాలను వేర్వేరుగా చూడలేమని రూబియో స్పష్టం చేశారు. "ఇరాన్ ఇప్పటికే 60 శాతం స్వచ్ఛతతో యురేనియంను శుద్ధి చేసింది. కేవలం 12 నుంచి 14 రోజుల్లోనే దాన్ని 90 శాతం స్వచ్ఛతకు (అణుబాంబు తయారీకి అవసరమైన స్థాయి) చేర్చగలదు. అణుబాంబులో ఉపయోగించడానికి తప్ప 60 శాతం శుద్ధి చేసిన యురేనియం వల్ల మరో ప్రయోజనం ఉండదు" అని ఆయన వివరించారు.

ఇరాన్ తన అణు కార్యక్రమానికి రక్షణ కవచంగా అత్యాధునిక ఆయుధాలను సమకూర్చుకోకుండా నిరోధించేందుకే సైనిక చర్య ప్రారంభించామని రూబియో తెలిపారు. ఇరాన్ వాయుసేన, నౌకాదళాన్ని ధ్వంసం చేయడం, క్షిపణి లాంచర్లను నిర్వీర్యం చేయడం, డ్రోన్లు, క్షిపణుల తయారీ ఫ్యాక్టరీలను ధ్వంసం చేయడం వంటి నాలుగు లక్ష్యాలతో ఈ ఆపరేషన్ సాగుతోందని చెప్పారు. "ఈ లక్ష్యాల సాధనలో మేము అనుకున్నదానికంటే వేగంగా ఉన్నాం. లక్ష్యానికి చాలా దగ్గరగా ఉన్నాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సైనిక చర్య కొనసాగుతున్నప్పటికీ, చర్చల ద్వారాలు తెరిచే ఉన్నాయని, ఇరుపక్షాల మధ్య సందేశాలు మార్పిడి జరుగుతున్నాయని రూబియో అన్నారు. అయితే, చర్చల పేరుతో కాలయాపన చేయడాన్ని సహించబోమని, దొంగచాటు చర్చలకు అంగీకరించబోమని స్పష్టం చేశారు. హర్మూజ్ జలసంధిలో నౌకల రవాణాకు ఇరాన్ ఆటంకం కలిగిస్తే అది అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు నష్టం కలుగుతుందని హెచ్చరించారు.

# ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం.. పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

భాగంగా జరిగే ఈ కల్యాణ వేడుకకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు హాజరయ్యారు. భక్తుల సౌకర్యార్థం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కల్యాణ వేడుక భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని పంచింది. ఈ వేడుకలో చంద్రబాబు, భువనేశ్వరి దంపతులతో పాటు మనవడు నారా దేవాన్ష్ కూడా పాల్గొన్నాడు.

# ఏపీ ప్రజలకు అభినందనలు.. కానీ మా సంగతేంటి?

- మొదటి పేజి తరువాయి

అమలులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లో తెలంగాణకు పలు కీలక హామీలు ఉన్నాయని, వాటి అమలు విషయంలో కేంద్రం వివక్షపూరితంగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు.బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం, సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా వంటి కీలక ప్రాజెక్టులు ఇంకా ఆచరణకు నోచుకోలేదని అన్నారు. ఈ ప్రాజెక్టులు తెలంగాణ అభివృద్ధికి కీలకమని గుర్తుచేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు వంటి అంశాల్లో కూడా కేంద్రం మాట తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక రాష్ట్రానికి చట్టబద్ధతతో ముందుకు తీసుకెళ్లే చర్యలు తీసుకుంటూ, మరో రాష్ట్రానికి ఇచ్చిన హామీలను విస్మరించడం సరైనది కాదని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ విభజన చట్టంలో పొందుపరిచిన అన్ని హామీలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# జగన్ వ్యాఖ్యలన్నీ అబద్ధాలే.. అమరావతిపై మంత్రి నారాయణ సమగ్ర వివరణ

మాజీ ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న ఆరోపణలపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అమరావతి నిర్మాణ ఖర్చులు, ఇతర అంశాలపై జగన్ చెబుతున్నవన్నీ పచ్చి అబద్ధాలని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఆయన పదేపదే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో తాను స్వయంగా అధికారులతో మాట్లాడి వాస్తవాలు తెలుసుకున్నానని, జగన్ మాత్రం నోటికి వచ్చిన లెక్కలు చెబుతున్నారని విమర్శించారు.

**అమరావతికి తిరుగులేని చట్టబద్ధత**

అమరావతి రాజధాని విషయంలో జగన్ ఇకపై ఎలాంటి గందరగోళం సృష్టించలేరని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014కు కీలక సవరణ చేసిందని, సెక్షన్ 5, సబ్-సెక్షన్ 2లో అమరావతి రాజధాని ప్రాంతాన్ని (217 చదరపు కిలోమీటర్లు) స్పష్టంగా నిర్వచించిందని తెలిపారు. ఈ చట్టసవరణతో రాజధానిపై పూర్తిస్థాయి స్పష్టత వచ్చిందని, ఇది రాష్ట్ర ప్రజలకు శుభవార్త అని అన్నారు. గతంలో జగన్ ఆడిన "మూడు ముక్కలాట"కు ఈ సవరణతో తెరపడిందని, ఇకపై ఆయన ఎన్ని వేషాలు వేసినా చెల్లవని వ్యాఖ్యానించారు.

**ప్రజాధనంతో కాదు.. ల్యాండ్ పూలింగ్‌తోనే నిర్మాణం**

అమరావతి నిర్మాణానికి రూ. 2 లక్షల కోట్లు అవుతుందని జగన్ చెప్పడం హాస్యాస్పదమని మంత్రి నారాయణ కొట్టిపారేశారు. ప్రజాధనం నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండానే రాజధాని నిర్మాణం జరుగుతుందని పునరుద్ఘాటించారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చిన ల్యాండ్ పూలింగ్ విధానమే దీనికి ఆధారం. రైతుల నుంచి సమీకరించిన భూమిని అభివృద్ధి చేసి, వారికి కొంత వాటా ఇచ్చాక మిగిలిన ప్రభుత్వ భూమిని అమ్మి, ఆ డబ్బుతోనే నిర్మాణాలు చేపడతాం. దీనికోసం ప్రస్తుతం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటాం. ప్రభుత్వం వద్ద సుమారు 5,000 ఎకరాలకు పైగా భూమి ఉంది. భవిష్యత్తులో దీని విలువ పెరిగాక అమ్మితే, ఆ డబ్బుతో అప్పులు తీర్చడమే కాకుండా, రాష్ట్రానికి అదనపు ఆదాయం కూడా వస్తుంది" అని ఆయన వివరించారు.

**ఆర్థిక వృద్ధి కేంద్రంగా అమరావతి**

అమరావతి కేవలం పరిపాలనా రాజధాని కాదని, రాష్ట్రానికి ఒక ఆర్థిక చోదక శక్తి (ఎకనామిక్ గ్రోత్ ఇంజిన్)గా మారబోతోందని నారాయణ ధీమా వ్యక్తం చేశారు. "ఈరోజు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో 70 శాతం ఒక్క హైదరాబాద్ నుంచే వస్తోంది. అదేవిధంగా కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై, మహారాష్ట్రకు ముంబై ఆర్థిక కేంద్రాలుగా ఉన్నాయి. ఆ నగరాల నుంచి వచ్చే ఆదాయాన్ని మిగతా జిల్లాల అభివృద్ధికి పంచుతున్నారు. అదే దూరదృష్టితో చంద్రబాబు అమరావతిని నిర్మిస్తున్నారు" అని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం వంటివి నిర్మించడం ద్వారా పర్యాటకం, హోటల్ రంగం అభివృద్ధి చెంది, వేలాది మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు.

**2028 ఆగస్టు డెడ్‌లైన్**

ముఖ్యమంత్రి చంద్రబాబు తన అపార అనుభవంతో రూపొందించిన ప్రణాళిక ప్రకారం పనులు వేగంగా జరుగుతాయని, 2028 ఆగస్టు నాటికి అమరావతిని పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని నారాయణ స్పష్టం చేశారు. కొన్ని భవనాలు ఇప్పటికే పూర్తయ్యాయని, దశలవారీగా మిగతా పనులు కూడా పూర్తవుతాయని చెప్పారు. తాము ప్రజల కోసం రాజధాని కడుతుంటే, జగన్ మాత్రం తన బొమ్మను సర్వే రాళ్లపై వేసుకోవడానికి రూ.750 కోట్లు, హైదరాబాద్, వైజాగ్‌లలో ప్రజాధనంతో ప్యాలెస్‌లు కట్టుకున్నారని తీవ్రంగా ఆరోపించారు.గత ఐదేళ్లలో రాజధాని కోసం భూములిచ్చిన రైతులను జగన్ ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులను మంత్రి గుర్తుచేశారు. మహిళలని కూడా చూడకుండా బూటుకాళ్లతో తన్నారని, లాఠీఛార్జీలు చేసి, ఫెన్సింగ్ వేసి నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల త్యాగాలకు, పోరాటానికి ఈరోజు చట్టసవరణతో న్యాయం జరిగిందని, ఇక రాష్ట్ర ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.




## నేటితో వాళ్లు మాజీ సర్పంచ్ లు ..... ప్రత్యేక పాలనలోకి వెళ్లిన పంచాయితీలు.




**గోకవరం పెన్ పవర్, ఏప్రిల్ 01:-** నేటినుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచులు మాజీలు అయ్యారు. ఏప్రిల్ రెండో తేదీ సర్పంచ్ చివరి రోజు కావడంతో వీరి స్థానంలో ప్రత్యేక అధికారులు పరిపాలన ప్రజలకు అందుబాటులోకి వచ్చినట్లే శుక్రవారం నుండి ప్రతి గ్రామంలోనూ ప్రత్యేక అధికారులు పరిపాలన కొనసాగన ఉంది తిరిగి పంచాయతీ ఎన్నికలు జరిగేంత వరకు ఈ ప్రత్యేక అధికారులు పరిపాలన కొనసాగుతుంది దీనికి సంబంధించి ఇప్పటికే ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి గోకవరం మండలంలోని మొత్తం 14 పంచాయతీల గాను నేటితో వారి పదవీకాలం ముగిసి మాజీ లయ్యారు వచ్చే పంచాయతీ ఎన్నికల్లో 14 పంచాయతీలుగాను మరో పంచాయతీ అదనంగా గోకవరం మండలంలో కలిసింది ఆ పంచాయతీ పేరే గోదావరి పంచాయతీగా నామకరణం కూడా జరిగినట్లు దీనికి సంబంధించి ప్రభుత్వం గెజిట్ రిలీజ్ చేయాల్సి ఉంది ప్రభుత్వం అధికారికంగా గెజిట్ రిలే చేస్తే గోకవరం మండలం మొత్తం 15 పంచాయతీలు అయినట్టు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 15 పంచాయతీలు ఎన్నికల నిర్వహణ జరగనున్నట్లు తెలుస్తుంది. పంచాయతీ ఎన్నికలు జరిగే అంతవరకు ప్రత్యేక పాలనలోనే పరిపాలన సాగనున్న నేపథ్యంలో వేసవి దృష్టిలో పెట్టుకుని కొంతవరకు ప్రత్యేక అధికారులు పరిపాలన కత్తి మీద స్వాముగానే ఉండొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు ఏది ఏమైనా నేటితో వివిధ గ్రామాల సర్పంచ్ లు రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్ గా మారారు.

## జిల్లా లో బ్లాక్ స్పాట్లపై ప్రత్యేక సమన్వయంతో పనిచేయాలి

**కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 1 :**జిల్లాలో రహదారులపై ప్రమాదాలు నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, వల్నరబుల్ ఏరియాల్లో ప్రతిపాదించిన చర్యలను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రధాన రహదారులపై జరుగుతున్న ప్రమాదాలపై సమీక్ష నిర్వహించారు. రహదారి ప్రమాదాలు, పోలీస్ స్టేషన్ వారీ వివరాలు, రహదారి భద్రత అమలు, ఐరాడ్ అప్లికేషన్‌లో ప్రమాదాల డేటా నమోదు, హిట్ అండ్ రన్ కేసులు, బ్లాక్ స్పాట్లు తదితర అంశాలపై జిల్లా పోలీస్, రవాణా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల నిర్వహణకు అవసరమైన బ్రీత్ అనలైజర్లు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే 31 బ్లాక్ స్పాట్లు, 12 అధిక ప్రమాద ప్రాంతాలు గుర్తించామని, ఈ ప్రాంతాల్లో ప్రమాదాల కారణాలను విశ్లేషించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో జాతీయ రహదారులను అనుసంధానం చేసే అప్రోచ్ రోడ్లలో ప్రమాదాల నివారణకు రంబుల్ స్ట్రిప్స్, బ్లింకర్లు, లైటింగ్ వంటి సదుపాయాలు పంచాయితీలు, రుడా నిధుల ద్వారా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గెయిట్ కాలేజీ సమీపంలోని జాతీయ రహదారిపై ఉన్న మీడియన్ ఓపెనింగ్ కారణంగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, దానిని మూసివేసి సురక్షిత ప్రదేశంలో మార్పు చేయాలని సూచించారు. జాతీయ రహదారి 16 నుంచి ఎడిబి రహదారిని అనుసంధానించే మార్గంలో ఒక కిలోమీటరు మేర లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. గామన్ బ్రిడ్జి మరమ్మత్తుల సమయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, కొవ్వూరు వైపు రోడ్ కం రైల్వే బ్రిడ్జి ఎక్కే ప్రదేశంలో సరైన లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారులపై బొమ్మూరు, రాజానగరం, దేవరపల్లి, కడియం, నల్లజర్ల, రంగంపేట మండలాల్లో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. మే నుంచి జూన్ వరకు, సెప్టెంబర్ నుంచి నవంబర్ వరకు ప్రమాదాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయని చెప్పారు. లైటింగ్ లోపం, సైన్ బోర్డుల కొరత, అప్రోచ్ రోడ్లలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం, హెల్మెట్ వినియోగం లేకపోవడం వంటి కారణాలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయని వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు తరచుగా నిర్వహిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధిస్తున్నామని తెలిపారు. రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు, బ్లాక్ స్పాట్లలో లైటింగ్ మెరుగుదల వంటి చర్యల వల్ల ఈ మార్పు సాధ్యమైందన్నారు. ఐరాడ్ యాప్‌లో పోలీసులు ప్రమాదాల వివరాలు నమోదు చేస్తున్నారని, ట్రాన్స్‌పోర్ట్, మున్సిపల్ అధికారులు కూడా సంబంధిత వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్, కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్, ఆర్ అండ్ బి అధికారి ఎస్ బి వి రెడ్డి, కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, పోలీస్, రవాణా , ఆర్ అండ్ బి, జాతీయ రహదారులు , వైద్య ఆరోగ్య, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు సేవలందించిన అధికారులకు చిరస్థాయి గుర్తింపు: ఏఎస్ దినేష్ కుమార్





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఏప్రిల్ 1:**ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన ప్రజలకు నిజాయితీగా సేవలందించిన ఏ అధికారికైనా ప్రజల్లోనూ, సహచర అధికారుల్లోనూ చిరస్థాయి గుర్తింపు లభిస్తుందని బదిలీపై వెళుతున్న ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏపీఐఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీపై వెళుతున్న ఏఎస్ దినేష్ కుమార్‌కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం జిల్లా నూతన కలెక్టర్ కె. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్, ఓఎస్డీ పంకాజ్ కుమార్ మీనా, ఏఎస్పీ బి. హేమంత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను గజమాలలు, సాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా పనిచేసిన సమయంలో మారుమూల గ్రామాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఓపికగా విని పరిష్కరించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సేవ చేయడం తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందని పేర్కొన్నారు. ఏజెన్సీ అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యాభివృద్ధి అత్యంత ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.

పోలవరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలకు సేవలందించడం గర్వకారణమని తెలిపారు. యువ ఐఏఎస్ అధికారులు ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేయడం సవాలుగా ఉన్నప్పటికీ, ప్రజల్లో మంచి పేరు తెచ్చుకునే అవకాశం ఉందన్నారు. పరిశ్రమల స్థాపనకు, నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడం ద్వారా మంచి పేరు సంపాదించేందుకు కృషి చేస్తానన్నారు. ఏఎస్ దినేష్ కుమార్ ప్రజల్లో పొందిన ఆదరణ ఆయన సేవలకు నిదర్శనమని చెప్పారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటు కోసం చర్యలు చేపడతామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ, ఏఎస్ దినేష్ కుమార్ మార్గదర్శకత్వంలో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించగలిగామని అన్నారు. విపత్తుల సమయంలో ముందస్తు చర్యలు తీసుకోవడం, 24 గంటల సేవలు అందించడం వంటి అంశాల్లో ఆయన నుండి నేర్చుకున్నామని తెలిపారు. ఇతర అధికారులు కూడా మాట్లాడుతూ, ఏఎస్ దినేష్ కుమార్ సేవలను కొనియాడారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సీతం శెట్టి వెంకటేశ్వరరావు బాబు రమేష్ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు సాయినగర్ నుంచి గిరిజన నృత్యాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు.

## ప్రజా సేవలో సర్పంచ్‌ల పాత్ర కీలకం..




- నియోజకవర్గంలో ఉన్న మూడు మండల సర్పంచ్ అభ్యర్థులకు ఘనంగా సత్కారం..
- రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి..

**కోరుకొండ, పెన్ పవర్,ఏప్రిల్ 1:**గ్రామ స్థాయి అభివృద్ధిలో సర్పంచ్‌లు, వైస్ సర్పంచ్‌ల పాత్ర అత్యంత కీలకమని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారు వారధులుగా నిలుస్తున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరియు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు.

బుధవారం సాయంత్రం కోరుకొండ మండలం బూరుగుపూడి గేటు వద్ద ఉన్న స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించి ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని టీడీపీ సర్పంచ్‌లు మరియు వైస్ సర్పంచ్‌లను ఆయన ఘనంగా సత్కరించి, వారికి (మెమొంటోలను) అందజేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ..

గ్రామాల్లో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకులను గౌరవించుకోవడం మన బాధ్యతని పేర్కొన్నారు.

రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సర్పంచ్‌లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మార్ని రాము,రొంగల శ్రీను, మద్దాల రమణ,మండల స్థాయి పార్టీ నాయకులు, గ్రామ సర్పంచ్ లు కార్యకర్తలు గ్రామాల ప్రజా ప్రతినిధులు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛన్లు ఇచ్చి ప్రజాసమస్యలు తెలుసుకుందాం:ఎమ్మెల్యే బొలిశెట్టి.



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 01.**ప్రతినెలా ఒకటోతేదీన పింఛన్లు ఇవ్వటంతో పాటు, ఆ ప్రాంతంలోని ప్రజా సమస్యలను కూటమి నేతలు తెలుసుకోవాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.స్థానిక హౌసింగ్ బోర్డు గృహ సముదాయం వద్ద బుధవారం ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పింఛన్లు ఇవ్వడానికి అవసరమైన చర్యలు చేపట్టామన్నారు. ప్రభుత్వ పనితీరు పట్ల పింఛనుదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాజకీయ నాయకులు,అధికారులు స్వయంగా పింఛను దారుల ఇంటికి వెళ్లి,వారిని కలిసి పింఛను అందజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. దీనివల్ల ఆ ప్రాంతంలోని ప్రజా సమస్యలను తెలుసుకొని, పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. వార్డుల వారీగా జనసేన కార్యకర్తలు కూటమి నాయకులు పింఛనుదారుల ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అన్నారు.గత వైసిపి ప్రభుత్వ అరాచక పాలనకు, కూటమి ప్రభుత్వ మంచి పరిపాలనకు మధ్య తేడాను ప్రజలకు అవగాహన కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, వర్తనపల్లి కాశి, చాపల రమేష్, దువ్వ శ్రీనివాస్, మద్దాల మణికుమార్, దేవేంద్ర, హరికృష్ణ, సంతక రమణ, నాయుడు, కందుల విజయ, ప్రశాంతి, గట్టం నాని, అడబాల మురళి, పసల కొండ, పసుమర్తి రామ లక్ష్మణ్, వాడపల్లి సుబ్బరాజు, ఎర్రిపండు సతీష్, కూటమి నాయకులు తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## అమరావతి సీఎం చంద్రబాబు కలల రాజధాని. జగదీశ్వరి.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

**పోలవరం, పెన్ పవర్, ఏప్రిల్ 1.** అమరావతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలల రాజధాని అని రాష్ట్ర క్రీడ సాధికార సంస్థ నిర్వాహకురాలు కొవ్వాసు జగదీశ్వరి పేర్కొన్నారు. అమరావతి రాజధాని చేస్తూ లోక్సభలో బిల్లు ఆమోదం తెలిపిన విషయం గురించి జగదీశ్వరి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రుల ఏకైక శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించడం ఆనందదాయకం అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిని రాజధాని చేయడానికి కంకణం కట్టుకున్నారన్నారు. మన కోరికలు నిజాయితీ సంకల్ప బలం ఉంటే ఏదైనా సాధించవచ్చని అనేదానికి అమరావతి రాజధాని గొప్ప నిదర్శనం అన్నారు. అయితే లోక్సభలో ఈ బిల్లు ప్రవేశపెట్టడానికి కారుకులైన కేంద్ర ప్రభుత్వానికి, లోక్ సభ సభ్యులకు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రాజధాని నిర్మాణం కోసం భూమిలిచ్చి ఎన్నో అవమానాలను ఎదుర్కొన్న రైతులకు అభినందనలు తెలిపారు. దేశమంతా అమరావతి రాజధాని కావాలని ముక్తకంఠంతో కోరుతూ మద్దతు తెలపడం చంద్రబాబు నాయుడు పనితనానికి నిదర్శనంగా పేర్కొన్నారు. అదే సమయంలో వైసీపీ నాయకులు పోవడం బాధను కలిగించిందన్నారు. ఏది ఏమైనా కూటమి పాలనలో చంద్రబాబు హయాంలో అమరావతి రాజధాని నూతన హంగులతో ఏర్పడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదని జగదీశ్వరి స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే బుధవారం ఉదయం చేగొండపల్లి గ్రామంలో పింఛనుదారులకు పింఛన్లు పంపిణీ కార్యక్రమం జగదీశ్వరి చేపట్టారు. ఆమె వెంట జనసేన నాయకులు సత్తిబాబు తదితరులు ఉన్నారు.



# పెన్షన్ల పంపిణీని రాజకీయ రంగులో ముంచొద్దు-సిపిఎం ఆగ్రహం

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఏప్రిల్ 1 :** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గ పరిధిలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ విధానంపై సిపిఎం జిల్లా కమిటీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రజల పన్నుల రూపంలో వచ్చే నిధులతో అమలు చేసే సంక్షేమ పథకాలను రాజకీయ పార్టీల ప్రచార వేదికలుగా మార్చడం అనర్థమని విమర్శించింది.
సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు, రంపచోడవరం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ, పెన్షన్ల పంపిణీ అనేది పూర్తిగా ప్రభుత్వ బాధ్యతగా ఉండాలని పేర్కొన్నారు. అలాంటి కార్యక్రమాల్లో రాజకీయ నాయకుల జోక్యం అనవసరమని, ముఖ్యంగా అధికార పార్టీకి చెందిన నాయకులు పెత్తనం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు.నిబంధనల ప్రకారం సచివాలయ సిబ్బంది లేదా సంబంధిత అధికారులు పర్యవేక్షణలోనే పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉండగా, ఈ ప్రక్రియను పార్టీ కార్యకర్తలకు అప్పగించడం అధికార యంత్రాంగం వైఫల్యాన్ని సూచిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ పథకాలకు పార్టీల రంగులు పులమడం సరైంది కాదని, ఇది ఇతర రాజకీయ పార్టీల ఉనికిని కూడా దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు.జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఏ అధికారులు వెంటనే స్పందించి, రాజకీయ జోక్యం లేకుండా కేవలం ప్రభుత్వ సిబ్బంది ద్వారానే పెన్షన్ల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.




లేనిపక్షంలో ప్రజలను చైతన్యపరిచి సిపిఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కంభం శాంతి రాజు, ఈతపల్లి సిరిమల్లి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో వ్యవసాయ కూలీ మృతి



**సీతానగరం, పెన్ పవర్, ఏప్రియల్ 01:**విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తగిలి వ్యవసాయ కూలీ మృతి చెందిన సంఘటన సీతానగరం మండలంలోని చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామచంద్రాపురం గ్రామానికి చెందిన పిర్ల పోసియ్య (33)అనే వ్యక్తి మంగళవారం ఉదయం పశువులకు మేత కోసం పచ్చ గడ్డి తీసుకురావడానికి పంట పొలాల్లో గడ్డి కోసి తలపై గడ్డి మోపుతో పంట కాలువ గట్టుపై నడుచుకుంటూ వస్తుండగా తలపై ఉన్న గడ్డిమోపు ట్రాన్స్ఫార్మర్ కు తాగడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మంగళవారం పొలాల్లోకి వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో ఆ ప్రాంతంలో కుటుంబ సభ్యులు పోసియ్య ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు . పంట పొలాల్లో విద్యుత్ షాక్ తో పడి ఉన్న వ్యక్తిని బుధవారం నాడు రైతులు చూసి కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం తెలిపారు. ఘటన స్థలానికి ఎస్సై బి. వినయ్ ప్రతాప్ చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గ్రామ ప్రత్యేకాధికారులు వీరే..
# రేపటి నుంచి అధికారుల పాలనలో గ్రామాలు

**పెన్ పవర్ -- ఏలూరు జిల్లా, ఉంగుటూరు** పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ఏప్రిల్ 2తో ముగియనుండటంతో గ్రామాలకు ప్రత్యేకాధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఉత్తర్వులు జారీ చేశారు. ఉంగుటూరు మండల పరిధిలోని పలు గ్రామాలకు వివిధ శాఖలకు చెందిన అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించారు.
ఎ.గోకవరం, నాచుగుంట, రావులపర్రు, నెల్లమిల్లి గ్రామాలకు ఎంపీడీవో జి. రాజ్ మనోజ్ ప్రత్యేకాధికారిగా వ్యవహరించనున్నారు.
చేబ్రోలు, ఉంగుటూరుకు డిప్యూటీ తహసీల్దార్ వై. పూర్ణచంద్ర ప్రసాద్,
బాదంపూడి, రాచూరు, సీతారామపురానికి డిప్యూటీ ఎంపీడీవో గెద్దం రమేష్‌బాబు,
ఉప్పారపాడు, వీఏవురం గ్రామాలకు సలివాలయాల అధికారి టి. ముత్తయ్య,
బొమ్మిడి గ్రామానికి ఎంపీడీవో కార్యాలయం సూపరింటెండెంట్ యు.వి.వి.ఎన్.కే. అంజనేయులు నియమితులయ్యారు.
కైకరం, నారాయణపురం గ్రామాలకు పంచాయతీ ఏఈ డి. కృష్ణమోహన్,
దొంతవరం, కాగుపాడు గ్రామాలకు ఎంఈవో ఎన్. రవీంద్ర భారతి,
గొల్లగూడెం, గోపాలపురానికి ఎం.ఈ.ఓ-2 సాయిబాబు నల్లమాడు,
సీలాద్రిపురానికి ఏదో ఎన్. ప్రవీణ్ కుమార్,
తిమ్మాయిపాలెం, కంసాలిగుంటకు గోపీనాథ పట్నం,
ఎలక్షన్ డీటీగా ఎస్. పోతురాజు,
అప్పారావుపేట, తల్లాపురానికి ఎన్టీవో కె. మంగరావు, కాకర్లమూడి, యర్రమిల్లిపాడుకు హౌసింగ్ ఏఈ సీహెచ్. సతీష్ ప్రత్యేకాధికారులుగా వ్యవహరించనున్నారు.
పంచాయతీల పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో ఇక నుంచి గ్రామ పాలన ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో కొనసాగనుంది.

# పండుగ వాతావరణం లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ





రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి

**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 1:** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తూ, లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేస్తున్నట్లు రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి తెలిపారు.బుధవారం గంగవరం మండలం జడేరు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెద్ద అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా పింఛన్లు సకాలంలో, పారదర్శకంగా అందిస్తున్నది కూటమి ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా గత 22 నెలల్లో రూ.60,437 కోట్ల పింఛన్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమం సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు స్పందించకపోతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామస్థాయిలో సమస్యలను ముందుగా స్థానిక నాయకత్వం ద్వారా పరిష్కరించుకోవాలని, అవసరమైతే తాను అందుబాటులో ఉంటానని తెలిపారు.

### ప్రజలకు అందుబాటులో ఉండాలి అధికారులు

ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే శిరీషాదేవి ఆదేశించారు. కార్యాలయాలకు వచ్చే ప్రజలతో సౌమ్యంగా వ్యవహరించి, వారి సమస్యలను సమగ్రంగా వివరించి పరిష్కారం చూపాలని సూచించారు. సమస్య పరిష్కారానికి సమయం పట్టినా కారణాలను స్పష్టంగా తెలియజేయాలని, ప్రజలను కార్యాలయాల చుట్టూ



తిరగనివ్వకూడదని హెచ్చరించారు. మండల స్థాయిలోనే పరిష్కరించగల పనులను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షుడు పాము అర్జున్, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ టిడిపి నాయకులు కనిగిరి రాంబాబు, కోసు ముసలయ్య, గండేపల్లి శ్రీను, ఎలుబండి బుల్లమ్మ, మడకం వెంకటరమణ, పల్లాల వీరభద్రారెడ్డి, మద్దీటి వెంకటరెడ్డి, కనిగిరి సుభాష్, మడకం సత్యవతి, కారం సత్యనారాయణ, కోసు మధు, మధు వీటి శివరామ భూపతిదేవ్, నర్సి సూరమ్మ, గడుతూరి నాగేశ్వరరావు, యాట్ల రమేష్, సారపు సత్యవేణి, పామర్తి వీరబాబు, కోసు బుల్లియమ్మ, సారపు నారాయణరావు, జనసేన అధ్యక్షుడు కుంజం సిద్దు, బిజెపి అధ్యక్షురాలు పుట్టపల్లి నీలాలమ్మ, కుంజం వెంకటేశ్వర్లు, తహసీల్దార్ చిన్నం శ్రీనివాసరావు, ఎంపీడీవో వై.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు సకాలంలో అందజేతకు సమగ్ర ఏర్పాట్లు

కలెక్టర్ కె. దినేష్ కుమార్





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఏప్రిల్ 1:**ప్రతి నెల ఒకటవ తేదీన సామాజిక పింఛన్లు లబ్ధిదారులకు సకాలంలో అందేలా అన్ని ప్రాంతాల్లో సమగ్ర ఏర్పాట్లు చేపట్టినట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు.బుధవారం రంపచోడవరం మండలంలోని ఐ. పోలవరం, సిరిగిందలపాడు గ్రామాలలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ కె. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ జరుగుతోందని తెలిపారు. ఐ. పోలవరం గ్రామంలో పోడియం గంగమ్మ, కంగల రాములమ్మలకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు అందజేశారు. గ్రామంలో పింఛన్లు సకాలంలో అందుతున్నాయా, ఎవరైనా డబ్బులు అడుగుతున్నారా అనే అంశాలపై ఆయన ఆరా తీశారు.అదేవిధంగా “అన్నదాత సుఖీభవ” పథకం కింద రైతులకు నగదు జమ అవుతున్నదీ లేదీ పరిశీలించారు. గ్రామంలో జీడి, మామిడి తోటల విస్తీర్ణం, మార్కెట్ ధరలపై వివరాలు తెలుసుకున్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా ఐటీడీఏ ద్వారా జీడిమామిడి పిక్కల కొనుగోలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.ఎత్తిపోతల పథకం మోటార్లు మరమ్మత్తుల కారణంగా సాగునీరు అందడంలేదని రైతులు తెలియజేయగా, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. గ్రామంలోని ఆర్వో ప్లాంట్ మరమ్మత్తులు పూర్తవడంతో తాగునీటి సరఫరా మెరుగుపడినట్లు స్థానికులు తెలిపారు.తదనంతరం సిరిగిందలపాడు గ్రామంలో నర్సి బుచ్చమ్మ, చప్పల లక్ష్మి, ముర్ల బాలు రెడ్డికి పింఛన్లు అందజేశారు. ఈ గ్రామంలో రేషన్ కార్డులు, బియ్యం సరఫరా, ఉచిత విద్యుత్ (200 యూనిట్ల వరకు) అమలు పరిస్థితులను పరిశీలించారు.అలాగే అంగన్వాడి సేవల ద్వారా బాలింతలకు టీకాలు, పౌష్టికాహారం సకాలంలో అందుతున్నాయా అనే అంశాలను కూడా పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ దాసరి రత్నాకర్ రావు, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో గిరిబాబు, సర్పంచ్ కె. వెంకటలక్ష్మి, యాంకర్ పర్సన్ రామరాజు, ఎస్సై వెంకట్రావు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేకువ జామునే పెన్షన్లు పంపిణీ..






**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రియల్01:** మండల కేంద్రమైన అడ్డతీగల లో ఉన్నతాధికారుల పర్యవేక్షణలో, వేకువ జామున అధికారులు పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి లబ్ధిదారుడు వద్దకు వెళ్లి స్వయంగా అడ్డతీగల తాసిల్దార్ దొరకయ్య మరియు ఎంపీడీవో ఏ.వి.వి కుమార్ సమక్షంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి లబ్ధిదారుడికి ఐ.వి.ఆర్.ఎస్ ఫోన్ కాల్ వస్తుందని తాసిల్దార్ దొరకయ్య, ఎంపీడీవో కుమార్ లబ్ధిదారులకు తెలియజేశారు. ఇందులో భాగంగా పెన్షన్లు పంపిణీకి వచ్చిన సిబ్బంది, లబ్ధిదారుల ఇంటికి వచ్చి పెన్షన్ ఇస్తున్నారా లేదా వారి ప్రవర్తన మంచిగా ఉందా లేదా,పెన్షన్ పంపిణీ అనంతరం లంచం ఏమైనా అడుగుతున్నారా అన్న సమాచారాన్ని అడుగుతారని, వారి ప్రవర్తన బాగుంది అయితే అయితే 1 నొక్కాలని, వారి ప్రవర్తన బాగుగా లేదు అయితే 2 నొక్కాలని లబ్ధిదారునికి తాసిల్దార్, ఎంపీడీవో తెలియజేశారు. పెన్షన్ విషయంలో లబ్ధిదారులకు ఇబ్బందులు ఏమైనా కలిగితే, వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని అధికారులు అందుబాటులో ఉంటారని, లబ్ధిదారులకు అధికారులు సూచించారు.

# చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్...

ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం పెన్ పవర్ ఏప్రిల్ 1:** చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్నికల హామీలో భాగంగా నేతన్నలకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆన్నారు. తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం వీరవరం గ్రామంలో ఎమ్మెల్యే గోరంట్ల ఈ పథకాన్ని బుధవారం ప్రారంభించారు. 200 యూనిట్ల వరకు చేనేత కార్మికులకు విద్యుత్తు రుసుము ఉండదని గోరంట్ల పేర్కొన్నారు. చేనేత కార్మికులకు అధునాతన యంత్ర పరికరాల వినియోగం పట్ల శిక్షణ ఇవ్వడం వల్ల ఉపాధి అవకాశాలు మెరుగుప రుస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీతో చేనేత కార్మికులకు అనుబంధం ముడిపడి ఉందన్నారు. దసబ్ధాలుగా ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కారం దిశగా కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ వెలుగుబంటి సత్యప్రసాద్, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాన్ని సత్యనారాయణ, మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, కలిదిండి గోవిందు, బత్తుల రాము, ఆదిమూలం సాయిబాబు, గోరు నాగేశ్వరరావు, దంతంశెట్టి శ్రీను, బత్తుల వాసు, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో రమేష్, గుర్రపు సత్యనారాయణ, ముమ్మిడి నాగేశ్వరరావు, కర్ర వీరభద్రరావు, తమ్మ నాగేంద్ర, కొత్తపల్లి శ్రీరామ్, వాసా శ్రీను, గుత్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సేవలో కొత్త ఒరవడి: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఏప్రిల్ 1:** పోలవరం జిల్లా ఏజెన్సీ పరిధిలోని రంపచోడవరం మండలం పోక్స్‌పేట పంచాయతీ నరసాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొని వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన ఆయన, వారి కుటుంబ సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి అందుతున్నదా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అక్కడికక్కడే తెలియజేసిన సమస్యలను సంబంధిత అధికారులకు సూచించి పరిష్కార చర్యలు చేపట్టారు. పార్టీ యంత్రాంగం మరియు ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలిపారు. ప్రతి నెలా పెన్షన్ల పంపిణీ సందర్భంగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని, తదుపరి నెలలోపు చిన్నపాటి సమస్యలన్నీ పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు, పోక్స్‌పేట ఉప సర్పంచ్ కారం సురేష్ బాబు, వార్డు సభ్యులు బాపనమ్మ, బుల్లమ్మ, పెంటమ్మ, సారపు చిట్టబ్బాయి, వెంకటేశ్వర్లు, శివ, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కారును ఢీకొట్టిన మోటార్ సైకిల్...



**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రియల్ 01:** అడ్డతీగల పెట్రోల్ బంక్ లో పెట్రోల్ కొట్టించుకుని బయటికి వేగంగా వస్తున్న పల్సర్ బైకు ఎన్. హెచ్ 516 రహదారిపై వస్తున్న కారును పల్సర్ బైక్ బలంగా ఢీకొట్టింది. కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులకు బలంగా గాయాలయ్యాయి, పల్సర్ బైక్ తో వస్తున్న వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నాడు. వివరాల్లోకి వెళితే జీలుగుమల్లి నుండి రాజవొమ్మంగి వస్తున్న ఏపీ ఆర్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్న టి. సునీత56 ఆమె భర్త రాజేశ్వరరావు57 డ్రైవర్ కో డమంచిలి. చిరంజీవి 48 కారులో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పల్సర్ బైక్ కు చెందిన వ్యక్తి కేల .దామోదర్29 అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం మఠం భీమవరం నాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. అటుగా వస్తున్న వారు108 కి సమాచారం అందిన వెంటనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని, క్షతగాత్రులను అడ్డతీగల ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. పల్సర్ బైక్ కి చెందిన లాకే .దామోదర్ పరిస్థితి కొంచెం ఆందోళన కరంగా ఉండడంతో, వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారు. ఇతని ఆధార్ కార్డు అందుబాటులో ఉండటంతో ఇతనికి సంబంధించిన వారికి సమాచారం అందించడం కోసం ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి పంపించడం జరిగింది. అయితే ఈ ప్రమాదంపై అడ్డతీగల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఈవీఎం ఎమ్మెల్యే ఇసుక దోపిడీ పై మాజీ ఎంపీ భరత్ ధర్నా




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 1:** గోదావరి నది గర్భాన్ని తొలిచేస్తూ, గామన్ బ్రిడ్జి, ధవలేశ్వరం బ్యారేజ్ లకు ప్రమాదం కలిగే విధంగా నగర ఈవీఎం ఎమ్మెల్యే, రూరల్ ఎమ్మెల్యే లు ఇసుక దోపిడీ చేస్తు, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ లక్షలాది రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారని వైసిపి జాతీయ అధికార ప్రతినిధి , మాజీ ఎంపీ భరత్ రామ్ తీవ్రంగా విమర్శించారు. కోటిలింగాల ఇసుక రాంపులకు సంబంధించి ఇసుక లారీలు రాకపోకలు సాగించే మల్లయ్య పేట పేపర్ మిల్లు టింబర్ డిపో వద్ద కాతేరు రహదారిపై స్థానికులు, వైసిపి శ్రేణులతో కలిసి మాజీ ఎంపీ భరత్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇదేమి రాజ్యం దోపిడీ రాజ్యం, ఆదిరెడ్డి ఆరాచకాలు సిగ్గు, సిగ్గు, నగరంలో ఇసుక లోడు లారీలు నిషేధించాలి, సేవ్ మల్లయ్య పేట నినాదాలతో హోరెత్తించారు. కాతేరు, రాజమండ్రి ప్రధాన రహదారిపై ధర్నా వల్ల సుమారు గంట పాటు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ అంతరాయం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ, గోదావరి నదిలో బోటు మెన్ల సొసైటీల ముసుగులో డ్రెడ్జింగ్ బోట్లతో ఇష్టానుసారం తవ్వి వందల లారీలతో అక్రమంగా ఇసుకను తవ్వి రవాణా చేస్తూ ఈవీఎం ఎమ్మెల్యే అక్రమంగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. ఈవీఎం ఎమ్మెల్యేకు అన్నిట్లోనూ ధన దాహం ఎక్కువైందని నిత్యం కాసుల వర్షం కురుస్తుందని మండిపడ్డారు. గత రెండేళ్ల కాలంలోనూ మల్లయ్య పేట వాసులు దుమ్ము దూళితో ఊపిరితిత్తుల , చర్మ వ్యాధుల బారిన పడుతున్నారని, ఇసుక లోడు లారీల వల్ల ప్రమాదాల జరుగుతున్నాయని, అనేకమంది మృత్యువాత పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజల సమస్యలను, ఇబ్బందులను పట్టించుకోక పోవడంతో స్థానికులు ఈరోజు రోడ్డు మీదకు వచ్చారన్నారు. నిత్యం ఐదారువందల ఇసుక లోడు లారీలు తిరుగుతున్నాయని, లక్షల రూపాయలు సేనరేజీ చెల్లించక పోవడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోందని ఆరోపించారు. కోటిలింగాలపేట ప్రాంతంలో 15 ఇసుక ర్యాంపులు ఉన్నాయని , వాటిలో రెండుకి మాత్రమే అనుమతులు ఉన్నాయినీ మిగతా వన్ని కూడా అక్రమంగా నడుస్తు న్నాయని, రెవెన్యూ, మైన్స్ శాఖల అధికారులు కళ్ళు మూసుకున్నారని దుయ్యబట్టారు. పేరుకు ఉచిత ఇసుక అంటున్నారని అయితే వాస్తవంగా వేల రూపాయలకు అక్రమంగా అమ్ముకుంటున్నారని, ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. రాత్రులు ,పగలు తేడా లేకుండా నదిలో డ్రెడ్జింగ్ చేస్తున్నారని సమీప గామాన్ బ్రిడ్జికి ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గామన్ బ్రిడ్జికి అటు ఇటుగా రూరల్ ,అర్బన్ ఎమ్మెల్యేలు విభజించుకొని వీరిద్దరి అనుచరులు ,మాజీ కార్పొరేటర్లు ఇసుకను అక్రమంగా దోచుకుంటు న్నారని విమర్శించారు. నదీ గర్భం తొలిచేస్తూ పర్యావ రణానికి , ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారిన ఇసుక అక్రమ తవ్వకాలు, దోపిడీని అరికట్టాలని జిల్లా కలెక్టర్ కు, సంబంధిత మైన్స్ అధికారులకు మాజీ ఎంపీ భరత్ విజ్ఞప్తి చేశారు. వారం రోజుల వ్యవధిలో ఇసుక అక్రమ తవ్వకాలను, ఆక్రమ రవాణాలను నియంత్రించాలని లేదంటే తాను ప్రజల పక్షాన ఆందోళనను ఉధృతం చేస్తామని ,అవసరమైతే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆశ్రయిస్తానని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగరంలో ఇసుక లారీలు రాకుండా అడ్డుకోవాలని మల్లయ్య పేటకు చెందిన స్థానిక మహిళలు మాట్లాడారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## శ్రీరామనవమి ముగింపు సందర్భంగా అన్న సమారాధన..



**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రియల్01:** అడ్డతీగల సీతారామరాజు కాలనీలో శ్రీరామనవమి ఉత్సవాలు ముగింపు సందర్భంగా భారీ అన్న సమారాధన నిర్వహించారు భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలతో పాటు అన్న సమారాధనలో పాల్గొని ముగింపు ఉత్సవాల వేడుకను ఘనంగా నిర్వహించారు సుమారు 600 నుండి 700 వరకు భక్తులు పాల్గొ నారని కమిటీ వారు తెలియజేశారు.

## అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలోధర్నా





**చింతూరు పెన్ పవర్ 1:** అఖిల భారత రైతుకూలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఐ టీ డి ఎ ముందు ధర్నా నిర్వ హించారు. అనంతరం పిఒకు మెమొరాండం సమర్పించారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు ఇవ్వాలని, అలాగే పోలవరం ముంపు గ్రామాల నిర్వాసితులకు భూమికి భూమి ఇవ్వాలని, 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఆర్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. ఆ నిర్వాసితులకు నిర్మించిన కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలని, రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వసతి కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కుంజా దూలయ్య మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టు పనుల ప్రారంభించి 20 సంవత్సరాలు పూర్తి అయిందని, ముంపు గ్రామాల లక్షలాది కుటుంబాల్లో 12 వేల కుటుంబాలకు మాత్రమే కాగితాల్లో పునరావాసం కల్పించారని, అది కూడా సమగ్రంగా లేదని విమర్శించారు. పోలవరం నిర్వాసితులు పత్తిపాక, తుస్తివారి గూడెం, చిన్న మట్టపల్లి తదితర గ్రామాల ఆదివాసీలకు పోడు భూములకు పట్టాలు ఇచ్చి పరిహారం చెల్లించాలన్నారు. అలాగే వీఆర్పురం, చింతూరు, ఎటపాక, కూనవరం మండలాల్లోని పోలవరం నిర్వాసితులకు కాలనీలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, పంచాయతీ కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉండే 500 మంది ఓటర్లు ఉంటే ఆదివాసి గ్రామాల్లో గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని జీవో నెంబర్ 63 ప్రకారం ప్రత్యేక పంచాయతీలుగా ప్రకటించి కాలనీలు నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే ముంపు మండలాల్లో తునికాకు సేకరణ ప్రభుత్వం చేసి ఆదివాసీలకు ఉపాధి కల్పించాలన్నారు. పెరిగే ధరలకు అనుగుణంగా తుని కాకు కట్ట రేటు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఐవి రమణ, పల్లాల అశోక్, బాడిశ రామయ్య, గొర్రె సత్యనారాయణ, వంజం మూర్తి, పైదా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ తో పార్కిన్సన్ వ్యాధి నియంత్రణ

### ఆధునిక సాంకేతికతతో అందుబాటులోకి నాణ్యమైన వైద్యం




**రాజమహేంద్రవరం , పెన్ పవర్ ఏప్రిల్ 1 :** పార్కిన్సన్ వ్యాధి ముదిరిన దశలో బాధితులకు అత్యాధునిక వైద్య పరిజ్ఞానం కొత్త ఆశలను నింపుతోంది. ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన న్యూరో–డిజెనరేటివ్ సమస్యగా పరిగణించే ఈ వ్యాధి వల్ల కలిగే వణుకు, కదలికల లోపం లక్షణాలు రోగుల దైనందిన జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని యశోద హాస్పిటల్ ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ రాజేష్ అనుగోలు తెలిపారు. స్థానికంగా బుధవారం మీడియా సమావేశంలో డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ, ప్రారంభ దశలో మందులు ఉపశమనాన్ని కలిగించినప్పటికీ, కాలక్రమేణా వాటి ప్రభావం తగ్గిపోతుందన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ (డీబీఎస్) చికిత్స సమర్థవంతమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తోందన్నారు. ఈ విధానంలో మెదడులోని నిర్దిష్ట భాగాల్లో ఎలక్ట్రోడ్‌లను అమర్చి విద్యుత్ సంకేతాల అసాధారణ మెదడు క్రియలను నియంత్రణ జరుగుతుందన్నారు.

మూడు దశాబ్దాలుగా ఈ డీబీఎస్ చికిత్సకు అంతర్జాతీయ గుర్తింపు ఉంది. మందులు పనిచేయని దశలో నీ రోగులకు వణుకు తగ్గించి సాధారణ జీవనశైలికి చేరువ చేస్తుందన్నారు. మెదడులో అమర్చిన ఎలక్ట్రోడ్‌లను ఛాతీలో ఉండే చిన్న పరికరంతో అనుసంధానం చేస్తారన్నారు. ఈ పరికరం నిరంతరం నియంత్రిత విద్యుత్ సంకేతాలను పంపిస్తూ మెదడు కార్యకలాపాలను సమతుల్యం చేస్తుందన్నారు.

కదలలేని స్థితి నుంచి తిరిగి సాధారణ జీవితాన్ని ప్రారంభించడం, స్వయం ఆధారితంగా మారడం వైద్యరంగంలో ఒక పెద్ద ముందడుగన్నారు. అత్యాధునిక పరికరాలు, సదుపాయాలు, నైపుణ్య వైద్య బృందం ఈ చికిత్సను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తు న్నామన్నారు. అధిక వ్యయంతో ఉండే చికిత్సలను సాధ్యమైనంత ధరలకు అందించాలనే లక్ష్యంతో యశోదా వైద్య సంస్థలు కృషి చేస్తున్నాయన్నారు.

రోగుల పరిస్థితిని సమగ్రంగా అంచనా వేసి అనుగుణంగా చికిత్స విధానాలతో రోగుల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడు తున్నాయన్నారు. ఈ సమావేశంలో యశోద హాస్పిటల్ మేనేజర్ సంతోష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ బస్సులపై ముమ్మర తనిఖీలు




**చింతూరు, పన్ పవర్ ఏప్రిల్ 1:** రాష్ట్రంలో ఇటీవల బస్సుల్లో అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రవాణాశాఖ, పోలీస్ శాఖ, అగ్నిమాపక శాఖల సంయుక్త బృందాలు బుధవారం తెల్లవారుజామున చింతూరులో బస్సులను విస్తృతంగా తనిఖీ చేశాయి. మూడు శాఖల సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో బస్సుల భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బండారు చల్లారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ తనిఖీలు జరుగుతున్నాయని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి బస్సులో ఎమర్జెన్సీ డోర్, ఎమర్జెన్సీ విండోలు, ఫైర్ ఎగ్జిష్టింగ్విషర్ వంటి భద్రతా సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. తనిఖీల్లో ఈ సౌకర్యాలు లేని బస్సులపై చలానాలు విధించినట్లు తెలిపారు. ప్రయాణికుల భద్రత అత్యంత ముఖ్యమని, డ్రైవర్లు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా కుట్టు మిషన్లు పంపిణీ..




**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రియల్ 01**:గ్రామీణ మహిళల ఆర్థిక తోడ్పడే లక్ష్యంతో 'గిరి కిరణం' ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విచ్చేశారు, ఎమ్మెల్యే చేతుల మీదగా కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ, ఎంపికైన మహిళలకు కుట్టు మిషన్లు అందజేయడంతో పాటు, వారికి అవసరమైన శిక్షణ కూడా గిరి కిరణం సంస్థ ఇవ్వడం జరిగింది అన్నారు.

ఈ సందర్భంగా కంపెనీ చైర్మన్ డైరెక్టర్ టి. రత్నం బేబి మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధి ద్వారా, తమ కుటుంబాలను ఆర్థికంగా బలపరచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు తమ ప్రతిభను పెంపొందించుకొని, స్వతంత్రంగా ఆదాయం సంపాదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా

స్థానిక , గ్రామ సర్పంచ్ పప్పుల. చిట్టమ్మ, వెలుగు డిపార్మెంట్ సిసి నీలవేణి పాల్గొన్నారు . గిరి కిరణ్ అగ్ర ఫారెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కోసం స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే శిరీష దేవిని కూరగా, కేటాయించడానికి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తెలియజేస్తానని, ఎమ్మెల్యే మిరియాల. శిరీష దేవి హామీ ఇచ్చారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి మరియు పలువురు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని సంస్థకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని, ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు కంపెనీ యాజమాన్యాన్ని కోరారు.

## రంగనాథ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి

# ముహూర్తం పెట్టండి సార్...

- నెలలు గడుస్తున్న స్వామివారికి ముహూర్తం పెట్టడం లేదు..
- కోరుకొండ రంగనాథ స్వామి కి రేకుల షెడ్ లోనే పూజలు
- గత కొన్ని నెలలుగా ఎమ్మెల్యే చెబుతున్న ముహూర్తం పెట్టడం లేదు ఇది ఎవరి తప్పిదం.
- స్వామివారితో పెట్టుకోవద్దు రంగనాథ స్వామి భక్తులు..



**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రియల్:** ప్రసిద్ధి చెందిన కోరుకొండ శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయం శిధిలావస్థకు చేరుకోవడంతో రెండు సంవత్సరాల క్రితం స్వామివారిని పక్కన ఉన్న షెడ్లోకి తరలించారు . ప్రభుత్వం మారినప్పటికీ స్వామివారికి ఆలయం నిర్మించడంలో ప్రజా ప్రతినిధులు విఫలం అయ్యారు. ప్రజా ప్రతినిధులు అండ దండలతో నూతన ఆలయ నిర్మాణం నాకు ముహూర్తం పెట్టకపోవడం గమనార్హం. ఇటీవలే స్థానిక ఎమ్మెల్యే అయిదారుసార్లు బహిరంగ మీటింగులో లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా అనేకమార్లు మైక్ లో స్వామివారికి ముహూర్తం పెట్టండి అని చెప్పడం జరిగింది. అయినప్పటికీ ఇప్పటివరకు స్వామివారి ముహూర్తం పెట్టకపోవడం స్వామి వారి భక్తులను ఆవేదనకు గురిచేస్తుంది. స్వామివారి ఆలయాన్ని త్వరగా నిర్మించాలని స్వామివారి భక్తులు కోరుకుంటున్నారు.

# 50వ వార్డులో పెన్షన్ల పంపిణీ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 1:** స్థానిక 50వ వార్డులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాల ద్వారా సమయానికి పెన్షన్లు అందడం ముఖ్యమని తెలిపారు. వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చింతపల్లి నాని, అన్నం చిన్న, గుత్తుల సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 60 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 1;** అక్రమంగా రేషన్ బియ్యం 60 బస్తాలు తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి క్రాంతి కుమార్ తెలిపారు. బుధవారం పి అంకంపాలెంలో సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ సోదం వెంకటరమణ కు సమాచారం రావడంతో పట్టుకున్నట్లు తెలిపారు .బుట్టాయిగూడెం మండలం కన్నాపురం గ్రామానికి చెందిన కాకి సురేష్, జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామానికి చెందిన సమయ మంతుల సోమశేఖర రావు, బుట్టాయిగూడెం మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన తంగెళ్ల నాగేంద్ర పై మినీ వ్యాన్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై5 తెలిపారు. ఈ రేషన్ బియ్యం కొయ్యలగూడెం లోనే పౌల్ట్రీ ఫార్మ్ కి తరలిస్తున్నట్లు తెలిపారు.

## మార్చి 30 న పాలసీల బడ్జెట్ సాధించి రాజమండ్రి డివిజన్ లో గోకవరం ఎల్ ఐ సి విశిష్టమైన రికార్డు.

### డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ సాహు





**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 01:--** భారతీయ జీవిత బీమా సంస్థ, గోకవరం బ్రాంచ్ మార్చి 30 న పాలసీల బడ్జెట్ సాధించి రాజమండ్రి ఎల్ఐసి డివిజన్ లోనే విశిష్టమైన రికార్డును సృష్టించిందని ఎల్ఐసి రాజమండ్రి సీనియర్ డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ సాహు అన్నారు. గోకవరం ఎల్ఐసి బ్రాంచ్ సిబ్బందిని,ఏజెంట్లను డెవలప్మెంట్ ఆఫీసర్లను ప్రత్యేకించి అభినందించేందుకు బుధవారం సీనియర్ డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ సాహూ, మార్కెటింగ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, సేల్స్ మేనేజర్ శర్మ గోకవరం ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు గోకవరం బ్రాంచ్ మేనేజర్ డిఎస్ సూర్యనారాయణ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ విజయ కోటేశ్వరరావును డివోలను ఏజెంట్లను బ్రాంచ్ అధికారులను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డులు సృష్టించడం గోకవరం బ్రాంచ్ కి కొత్త కాదని క్లిష్ట పరిస్థితుల్లో సైతం గోకవరం బ్రాంచ్ విజయకేతనం ఎగరవేస్తుందన్నారు. గోకవరం బ్రాంచ్ పరిధిలోని ఏలేశ్వరం శాటిలైట్ బ్రాంచ్ ఏజెంట్లు డివోలు వ్యాపార అభివృద్ధికి విశిష్ట కృషి చేశారని వారందరి కృషి ఫలితమే ఈనాడు గోకవరం విజయం అన్నారు ఈ విజయాన్ని గోకవరం ఏలేశ్వరం ఏజెంట్లకు డివోలుకు అంకితం చేస్తున్నట్లు సీనియర్ డివిజనల్ మేనేజర్ ప్రకటించారు. క్లెయిమ్స్ పరిష్కారంలో కూడా 98.04 శాతం ప్రతిభ కనపరచి కార్పొరేట్ గైడ్ లైన్స్ సాధించిందన్నారు. ... ఈ సందర్భంగా ఎల్ ఐ సి రాజమండ్రి డివిజన్ ఎస్ డి ఎమ్ సత్యనారాయణ సాహు, మార్కెటింగ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, సేల్స్ మేనేజర్ శర్మ, గోకవరం బ్రాంచ్ కు విచ్చేసి ఏజెంట్స్,డి ఓ లు,ఎల్ ఐ సి ఎ, సీ ఐ ఎ , స్టాఫ్ మెంబెర్స్ అందరినీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ డి ఎమ్ సాహు మాట్లాడుతూ, గోకవరం బ్రాంచ్ ఇంతటి మహత్తర విజయాలు సాధించి, డివిజన్ కు గర్వకారణంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి ఎమ్ సూర్యనారాయణ,ఎ బి ఎమ్ కోటేశ్వరరావు, ఎల్ ఐ సి ఎ,సుధీర్ ప్రసాద్,డి ఓ రమణ,సి ఎల్ ఐ ఎ లు వెంకన్నదొర, తాతారావు, ఆఫీసర్స్ పోతురాజు, చంద్రశేఖర్, మారయ్య, ఏజెంట్స్ నాగరాజు, సూర్యప్రకాష్, గుప్తా, ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం: ఎమ్మెల్యే బొలిశెట్టి.






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 01.** జాతరలు, పండుగలు,నిత్య అన్నదానాలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో బుధవారం వివిధ దేవాలయాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో హిందూ ధర్మం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటుందని, హిందూ ధర్మాన్ని ఆచరించే వారంతా హిందూ సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. పడాల అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామిని దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలో 33 వ వార్డులో పుంతలో ముసలమ్మ అమ్మవారి దేవాలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. తాడేపల్లిగూడెం గ్రామీణ మండలం, జగ్గన్నపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ విజయ గణపతి స్వామి వారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పింఛన్ అర్హులకు పింఛన్ పంపిణీ చేశారు, ఉమామహేశ్వరం గ్రామంలో కనకదుర్గ ఆలయ ప్రతిష్ట పూజలు నిర్వహించారు అనంతరం గర్భిణీ స్త్రీలకు ఇట్లు పంపిణీ చేశారు ఉమామహేశ్వరం లో ఉన్న వృద్ధులకు సన్మానించారు.

ఈ కార్యక్రమంలో అడపా ప్రసాదు, వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, చాపల రమేష్, మద్దాల మణికుమార్, పచ్చ యువ, రామ లక్ష్మణ్, పై బోయిన వెంకటరామయ్య, గట్టెం నాని, మలపాక చిట్టి, కామిశెట్టి శ్రీనివాస్,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు వైఎస్ఆర్సిపి 15000/- ఆర్థిక సహాయం.



**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 01:--** మండలంలోని రంపఎర్రంపాలెం గ్రామంలో గత రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులను రంప ఎర్రంపాలెం గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దంగేటి వెంకటరత్నం అనే ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ వైఎస్ఆర్సిపి గ్రామ గౌరవ అధ్యక్షులు తోట్టా సత్యనారాయణ, ఉపసర్పంచ్ దాకారపు ధర్మరాజు,పాటి అప్పలరాజు,ఎంపీటీసీ -2 గండికోట వెంకటరమణ రామకృష్ణ ఆధ్వర్యంలో ఈరోజు బాధితులను పరామర్శించి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. బాధితులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున మరింత అండగా నిలుస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిన రామస్వామి, పాటి సత్తిబాబు,పాలిక వెంకట రమణ,పాలిక కుమార్, కడవల వీరపండు,తలారి కాటమస్వామి. గంట వెంకటరత్నం, అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన వారిలో ఉన్నారు. వారితో పాటు రిటైర్ ఉపాధ్యాయుడు ప్రముఖ వైద్యుడు వేమన వెంకటరమణ ఈ అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన వారిలో ఉన్నారు

# సమర్థవంతంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం



**చింతూరు, పెన్ పవర్ ఏప్రిల్ 1:**చింతూరు మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ ఆదేశాలు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సూచనల మేరకు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మహ్మద్ జమాల్ ఖాన్ పాల్గొన్నారు. బుధవారం చింతూరు సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నిమ్మలగూడెం, శబరీ ఒడ్డు, వేగితోట (బండారిగూడెం), పోతనపల్లి, రత్నపురం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్ పొందిన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం తమకు ఎంతో ఉపయోగపడుతోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ సభ్యుడు పి. సాల్మన్ రాజు, క్లస్టర్ ఇంచార్జి ఓబిలినేని నర్సింహారావు, షేక్ జానీ, వైస్ ప్రెసిడెంట్ కట్ట శంకర్, పొదిలి రామారావు, యూనిట్ ఇంచార్జీలు, సచివాలయ ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## చేబ్రోలు రైల్వే ఫ్లైఓవర్ వంతెన నిర్మాణానికి మా భూములు తీసుకోవద్దు..



**పెన్ పవర్, ఉంగుటూరు:** నోటిఫికేషన్ జారీతో ఆందోళన వ్యక్తం చేస్తున్న భూయజమానులు

విజయవాడ -- విశాఖ రైలుమార్గంలో చేబ్రోలు రైల్వే ఫ్లైఓవర్ వంతెన నిర్మాణం కోసం రైల్వే శాఖ 20ఎ గెజిటెడ్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో చేబ్రోలు, నారాయణపురం గ్రామాలకు చెందిన 57 మంది భూయజమానుల స్థలాలు, భవనాలు, ప్రభుత్వ భూములు కలిపి మొత్తం 7.0625 ఎకరాలు భూసేకరణకు నిర్ణయించారు.

భూసేకరణకు సంబంధించి భూముల వివరాలు, సర్వే నంబర్లు, యజమానుల పేర్లతో కూడిన జాబితాలను చేబ్రోలు, నారాయణపురం పంచాయతీ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు.

ఈ నోటిఫికేషన్‌పై చేబ్రోలు, నారాయణపురం భూయజమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం చేబ్రోలు వద్ద సమావేశమైన బాధితులు మాట్లాడుతూ.. జాతీయ రహదారి వెంబడి 1945కి పూర్వమే తమ పూర్వీకుల నుంచి సంక్రమించిన స్థలాల్లో నివాసాలు, వ్యాపారాలు కొనసాగిస్తున్నామని తెలిపారు.

ఇలా భూములు తీసుకుంటే తమ జీవనాధారం కోల్పోయి తీవ్రంగా నష్టపోతామని పేర్కొంటూ.. వేరే మార్గంలో వంతెన నిర్మాణం చేపట్టాలని అధికారులను డిమాండ్ చేశారు.

ఈ మేరకు బుధవారం ఆర్డీవో, రైల్వే అధికారులతో పాటు ఎమ్మెల్యే, ఎంపీలను కలసి వినతిపత్రం అందజేయనున్నట్లు బాధితుల తరపున డాక్టర్ నెక్కంటి దుర్గారావు వెల్లడించారు.

భూసేకరణ జరిగితే హోటళ్లు, పెట్రోలు బంక్‌లు, చిన్నచిన్న వ్యాపార సంస్థలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

భూములు తీసుకోవద్దని.. ప్రత్యామ్నాయ మార్గంలో ఫ్లైఓవర్ నిర్మించాలని బాధితులు స్పష్టం చేశారు.

## ఘనంగా సెయింట్ యూజిన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వార్షికోత్సవ వేడుకలు




**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రిల్ 1:** తాళ్ళపూడిలోని సెయింట్ యూజిన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతన వేదిక, గ్రంథాలయమును ఫాదర్ ఆరోగ్య సామి ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా ఫాదర్ బెంజిమెన్ ఈ కార్యక్రమానికి విచ్చేశారు. అతిథులుగా విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాఠశాల అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఆరోన్, ప్రిన్సిపల్ ఫాదర్ జాన్ బ్రిట్టో, కరెస్పాండెంట్ ఫాదర్ కిషోర్ వార్షిక నివేదికను చదివి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నృత్యాలు తల్లితండ్రులను ఆకట్టుకున్నాయి. పాఠశాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిథిగా ఫాదర్ ఆరోగ్య సామి(ట్రెజరర్ ఆఫ్ సెయింట్ యూజింన్ ప్రొవెన్స్ ఆఫ్ ఇండియా), ఫాదర్ బెంజిమెన్ విద్యార్థులను అభినందిస్తూ వారి బంగారు భవిష్యత్తు కోసం మంచి సూచనలు చేశారు. చివరిగా కృతజ్ఞతా కార్యక్రమములో వేడుకలు విజయవంతంగా ముగిసాయి.

## పొగాకు వాడకం వల్ల శరీరంలోని ప్రతి అవయవం దెబ్బతింటుంది

డా. అడ్డాల సత్యనారాయణ

**కాకినాడ, పెన్ పవర్ ఏప్రిల్ 1:** ఆదిత్య డిగ్రీ కళాశాలలో నిర్వహించిన విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డా. అడ్డాల సత్యనారాయణ పొగాకు వాడకం వల్ల కలిగే తీవ్ర ఆరోగ్య నష్టాలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పొగాకు అనేది నికోటియానా టబాకమ్ అనే మొక్క ఆకుల నుంచి తయారవుతుందని, ఇందులో ఉండే నికోటిన్ అనే రసాయనం అత్యంత ప్రమాదకరమైనదిగా, వ్యసనానికి గురిచేసేదిగా పేర్కొన్నారు.పొగాకు వినియోగం ప్రధానంగా రెండు విధాలుగా జరుగుతుందని తెలిపారు. సిగరెట్లు, బీడీలు, చుట్టలు వంటి వాటిని ధూమపానం ద్వారా తీసుకోవడం ఒకటి కాగా, ఖైనీ, గుట్కా, పాన్ మసాలా, జర్దా వంటి వాటిని నమలడం మరో విధమని చెప్పారు.పొగాకు వినియోగం వల్ల శరీరంలోని దాదాపు ప్రతి అవయవం దెబ్బతింటుందని, ముఖ్యంగా ఊపిరితిత్తులు, నోరు, గొంతు, అన్నవాహిక, మూత్రపిండాలకు సంబంధించిన క్యాన్సర్లకు ఇది ప్రధాన కారణమని హెచ్చరించారు. అలాగే రక్తపోటు పెరగడం, గుండెపోటు, పక్షవాతం వచ్చే అవకాశాలు ఎక్కువవుతాయని తెలిపారు. ఇంకా ఆస్తమా, బ్రోన్కైటిస్ వంటి శ్వాసకోశ వ్యాధులు, పళ్ళు పసుపురంగులోకి మారడం, చిగుళ్ల వ్యాధులు, నోటి పూత వంటి సమస్యలు కూడా కలుగుతాయని వివరించారు. ధూమపానం చేసే వ్యక్తి వదిలిన పొగను పక్కవారు పీల్చడాన్ని 'పాసివ్ స్మోకింగ్' అంటారని, ఇది ధూమపానం చేయని వారికి కూడా ఊపిరితిత్తుల వ్యాధులు, గుండె సమస్యలు కలిగిస్తుందని, ముఖ్యంగా పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మరణాలకు దారితీసే నివారించదగిన కారణాల్లో పొగాకు అగ్రస్థానంలో ఉందని పేర్కొంటూ, పొగాకు మానేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడటంతో పాటు ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుందని, క్యాన్సర్ వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. బి.ఈ.వి.ఎల్. నాయుడు, తేజేశ్వరరావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 'ప్రపంచ హోమియోపతి అవగాహన వారోత్సవాలు'




ఏ.ఎస్.ఆర్ హెచ్.ఎం.సి మరియు యు.ఏ.ఆర్.డి.టి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఏప్రిల్ 01.** ప్రపంచ హోమియోపతి అవగాహన వారోత్సవాల ప్రారంభం సందర్భంగా, ఏ.ఎస్.ఆర్ హోమియోపతిక్ మెడికల్ కాలేజీ ఌ హాస్పిటల్ మరియు ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నేడు తాడేపల్లిగూడెంలో భారీ హోమియోపతి అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. భారతీయ హోమియోపతి: సాంప్రదాయ జ్ఞానం నుండి స్పష్టమైన విజ్ఞానం వరకు అనే ఇతివృత్తంతో జరిగిన ఈ కార్యక్రమం, హోమియోపతి వైద్యం యొక్క శాస్త్రీయత మరియు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం 9వ పీఠాధిపతి మరియు ఖూా=ఖు ఛైర్మన్ సద్గురు డాక్టర్ ఉమర్ ఆలీషా ర్యాలీని ప్రారంభించారు.

ఆర్.టి.సి కాంప్లెక్స్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన రహదారి గుండా సాగింది. ఇందులో వందలాది మంది విద్యార్థులు, అధ్యాపకులు మరియు వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం డి.ఎస్.పి డి. విశ్వనాథ్, ప్రొఫెసర్ జి. రవికిరణ్ శాస్త్రి, డాక్టర్ పింగళి ఆనంద కుమార్ తదితరులు పాల్గొని, ప్రజారోగ్య పరిశోధనలో నేషనల్ కమిషన్ ఫర్ హోమియోపతి (ఎంఆదేశాల ప్రాముఖ్యతను వివరించారు.

సద్గురు డాక్టర్ ఉమర్ ఆలీషా మాట్లాడుతూ ఆరోగ్యం అంటే కేవలం వ్యాధి లేకపోవడం మాత్రమే కాదు, అది శారీరక మరియు ఆధ్యాత్మిక సమతుల్యత. ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ద్వారా మేము ఎల్లప్పుడూ సంపూర్ణ ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నాము. గ్రామీణ ప్రాంత ప్రజలకు హోమియోపతి సురక్షితమైన, శాస్త్రీయమైన మరియు చవకైన వైద్యమని తెలియజేయడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం.

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం శాస్త్రీయ విద్య మరియు ఆరోగ్య కేంద్రంగా ఎదుగుతోంది. సమగ్ర ఆరోగ్య విధానంలో హోమియోపతి కీలక పాత్ర పోషిస్తుంది. ఈ వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరుతున్నాను.

డాక్టర్ ఆకుల విజయ్ వర్ధన్

సాంప్రదాయ జ్ఞానాన్ని శాస్త్రీయ పరిశోధనలతో జోడించి రోగులకు మెరుగైన వైద్యం అందించడమే మా లక్ష్యం. మా విద్యార్థులు క్లినికల్ రీసెర్చ్ మరియు ప్రజా సేవలో ముందంజలో ఉండటం గర్వకారణం. డాక్టర్ ఆనంద కుమార్ హోమియోపతిని ఒక పరిశోధనాత్మక వైద్య విధానంగా మార్చాలని ఎన్ సీఎహ్ స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. 'ప్రాజెక్ట్ హెల్త్ తాడేపల్లిగూడెం' ద్వారా సుమారు 2,000 మందికి శాస్త్రీయ పద్ధతుల్లో వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం.

డి.ఎస్.పి విశ్వనాథ్ ప్రజారోగ్యం మరియు భద్రత గురించి వివరించగా, ప్రొఫెసర్ శాస్త్రి హోమియోపతిలో సాంకేతికత మరియు పరిశోధనల ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

ఉచిత వైద్య శిబిరాలు మరియు ఆరోగ్య సేవలు

నేడు తాడేపల్లిగూడెంలోని ఏ.ఎస్.ఆర్.హెచ్.ఎం.సి అర్బన్ పెరిఫెరల్ ఓ.పి.డిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఏప్రిల్ 7వ తేదీ వరకు సాగే ఈ వారోత్సవాల్లో భాగంగా, 10 వేర్వేరు ప్రాంతాలలో 10 ఉచిత వైద్య పరీక్ష మరియు చికిత్స శిబిరాలు నిర్వహించబడతాయి. ఈ శిబిరాల్లో క్రింది పరీక్షలు ఉచితంగా చేయబడతాయి.

(డయాబెటిస్ పరీక్ష), (కొలెస్ట్రాల్ పరీక్ష), (థైరాయిడ్ పరీక్ష)

(ఎముకల సాంద్రత పరీక్ష) అన్నారు. ఈ కార్యక్రమంలో యెగ్గిన నాగబాబు, లయన్స్ క్లబ్ గవర్నర్ గట్టెం మాణిక్యాల రావు, పుల్లా బాబీ, అడబాల నారాయణమూర్తి , మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## యువమోర్చ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్..స్వచ్ఛతతో ప్రజరోగ్యం ....



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఏప్రిల్ 01.** స్వచ్ఛత తోనే ఆరోగ్య పరిరక్షణ సుసాధ్యమని యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింధు గట్టిం అన్నారు. భారతీయ జనతా యువమోర్చ అధ్యక్షులు కంచెర్ల రాజా ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పాతూరు సంజీవ్ నగర్ లోని ఈలి ఆంజనేయులు మునిసిపల్ హైస్కూల్ వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. సింధు గట్టిశీ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి వాడవాడల స్వచ్ఛభారత్ కార్యక్రమాలు చేపట్టాలని నిర్దేశించారన్నారు. నాటి దేవాదాయ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం పట్టణ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ప్రతి ఆదివారం ఉదయం బిజెపి, నాయకులు, యువమోర్చ, మహిళా మోర్చా నాయకులు కార్యకర్తలు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించేవారన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం వలన పరిసరాలు పరిశుభ్రత ఆరోగ్య గారు వాతావరణం నిర్మాణం చేయడంతో ప్రజల ఆరోగ్యం మెరుగుపడిందన్నారు. ప్రతి కుటుంబానికి వేలాది రూపాయలు మందులు ఆసుపత్రి ఖర్చులు ఆదా అయ్యాయని కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వేలలో వెల్లడైందన్నారు. ప్రతి ఒక్కరూ తమ నివాసాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యానికి కాపాడుకోవాలని అన్నారు. యువమోర్చా అధ్యక్షులు కంచర్ల రాజ మాట్లాడుతూ దివంగత మంత్రి పైడికొండల మాణిక్యాలరావు స్ఫూర్తితో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అందరిని భాగస్వాములు చేస్తామని తెలిపారు.పాతూరు 12వ వార్డు సంజీవ్ నగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మహిళామోర్చా అధ్యక్షురాలు గోకా మహాలక్ష్మి , ఎస్.టి మోర్చా కుతడ కళ్యాణి,సన్నిది లక్ష్మి దుర్గ ,గోక షణ్ముక్ చెరుకూరి గంగాధరం ,ఇమ్మాంది బెనర్జీ, సిరిగినీడి పాండురంగరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మం,మునిసిపల్ పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరావు, కార్యదర్శి లత,పారిశుధ్యాకార్మికులు పాల్గొన్నారు



## సర్పంచ్ లకు నేడే ఆఖరి రోజు

**వై రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 1:** సర్పంచ్ పదవులకు గురువారం ఆఖరి రోజు అని ప్రభుత్వం సర్క్యూలర్ లో తెలిపింది.

ఏప్రిల్ రెండవ తేదీతో పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగుస్తుండడంతో వీరి స్థానంలో పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించడం జరిగింది. ఈనెల మూడవ తేదీ నుండి ప్రతి పంచాయతీకి స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో పంచాయతీల నిర్వహణ పనులు జరుగుతాయని, పంచాయతీ ఎలక్షన్లు నిర్వహించే వరకు స్పెషల్ ఆఫీసర్లు విధుల్లో ఉంటారని తెలిసింది.




## వై రామవరం,గుర్తేడు మండలాల్లో 98 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ





**వై రామవరం/ గుర్తేడు, పెన్ పవర్, ఏప్రిల్ 1:** బుధవారం పంపిణీ చేసిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు వై రామవరం, గుర్తేడు మండలాల్లో 98 శాతం పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పింఛన్లు పంపిణీ కార్యక్రమం ఇంటింటికి వెళ్లి బుధవారం ఉదయం 6 గంటల నుండి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల వరకు వై రామవరం మండలంలో 1819 మందికి వివిధ రకాల పింఛన్లు మంజూరు కాగా 1768 మందికి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. గుర్తేడు మండలంలో 1347 మంది పింఛనుదారులు కాగా 1333 మందికి పంపిణీ చేయడం జరిగింది అన్నారు. వై రామవరం మండలంలో ఉదయం నుండి మండల స్పెషల్ ఆఫీసర్ దేవదానం, ఎంపీడీవో బాపన్న దొర పింఛన్లను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా కూటమి నాయకులు కూడా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అగ్ని ప్రమాద బాధితులకు ఇంటి షెడ్ ఏర్పాటు చేస్తా.

- టీడీపి కాకినాడ జిల్లా అధ్యక్షులు నవీన్



**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 01**:–విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో సర్వం కోల్పోయిన గోకవరం మండలం రంప యర్రంపాలెం బాధితులను కాకినాడ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పరామర్శించారు. బుధవారం నాడు గ్రామంలోని భవాని నగర్ శివారు లో కుంజాల రఘుపతి, కూతేటి దుర్గారావు కుటుంబాలను పరామర్శించి వారికి బాసటగా నిలిచారు. ప్రభుత్వం ద్వారా ఇల్లు నిర్మించుకోవడానికి సమయం పడుతున్నందున నివాసము ఉండుటకు తక్షణమే రేకు షెడ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఒక షెడ్ నిర్మణ బాధ్యతలను స్థానిక టిడిపి సీనియర్ నాయకులు సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాముకు అప్పగించారు. మరొక షెడ్డు నిర్మాణాన్ని శ్రీ లక్ష్మీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉంగరాల గణేష్ కు, మరి కొంతమంది దాతలకు అప్పజెప్పడం జరిగింది. అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవడంలో గ్రామంలోని కొంతమంది దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అగ్నిప్రమాదంలో కాలిపోయినటువంటి రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు,హాల్ టికెట్, వికలాంగురాలు ఈ యొక్క సదరన్ సర్టిఫికెట్లు త్వరగా అంద జేయాలని స్థానిక తహశీల్దార్ రామకృష్ణకు ,ఎంపీడీవో గోవింద్ లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్,ఉంగరాల గణేష్, సత్యం పెద్దబ్బులు, సర్పంచ్ బాదంపూడి హర్షిత ప్రకాష్, తిరుమలాయ పాలెం గ్రామ సర్పంచ్ పురంసెట్టి శివాజీ, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసి బాబు,మండిగ గంగాధర్, గళ్ళ రాము,పోసిన ప్రసాద్,ఆచంట రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ ఘనంగా


- చంద్రబాబుకు అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళు
- మండల అధ్యక్షులు యడవల్లి భాస్కరరావు



**పెన్ పవర్,కూనవరం,ఏప్రిల్1.** ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం మండలంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు యడవల్లి భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేద,బడుగు,బలహీన వర్గాల వారికి ఒకటో తారీకు ఉదయం 6గంటల నుండి పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించడం, ఉదయం11గంటలకు 70 శాతం లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందించడం గొప్ప విషయమని కొనియాడారు.రాష్ట్ర అభివృద్ధి,పేదలకు సంక్షేమ ఫలాలు మన ముఖ్యమంత్రి కి రెండు కళ్ళు అని ఏ ఒక్కటి ఆగదని ఈ సందర్భంగా అన్నారు.పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో యడవల్లి భాస్కర్ రావు,టీడీపీ మండల ఉపాధ్యక్షులు చెలికాని ఉమ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు స్వయంగా అందజేశారు.

**ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.**

- ప్రజా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత. ఎమ్మెల్యే మద్దిపాటి.



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 1.**కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు అన్నారు. నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం పరిధిలోని తెలికి చర్ల గ్రామంలో బుధవారం ఉదయం పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి గ్రామ ప్రధానరహదారికి ప్రక్కన ఉన్న ఇండ్లకు వెళ్లి లబ్ధిదారులకు పింఛను అందజేశారు. అనంతరం వారి యొక్క ఆరోగ్యం సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎక్కువ మంది కిడ్నీకి సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నారని కొందరు డయాలసిస్ సైతం చేయించుకుంటున్నారని ఎమ్మెల్యేకి తెలిపారు. వారి సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ వ్యాధులతో ఆసుపత్రి పాలైన వారు బిల్లులను పెట్టి ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయాలని సూచించారు. అలా చేసిన వారికి ప్రభుత్వం నుండి సహాయం అందే విధంగా చూస్తానన్నారు. అలాగే గ్రామంలో ప్రజలకు అందించే త్రాగునీరును పరీక్షలు చేయించారని పంచాయతీ సర్పంచ్ చిట్టి, కార్యదర్శి ఆదిలక్ష్మి లను అడిగారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సంబంధించిన సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్ దారులకు సక్రమంగా పింఛనుకు సంబంధించిన సొమ్మును అందజేస్తున్నామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సుంకర రామకృష్ణ, రుద్ర శ్రీనివాస్, నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు వీరమల్ల అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఉన్నత న్యాయస్థానాల్లో రాజకీయ జోక్యం తగదు

- కాంగ్రెస్ కు అధికారం ఇస్తే దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు
- త్రీ ఇన్ వన్ చట్రం లో మోడీ, చంద్రబాబు,జగన్ లు



**రాజమహేంద్రవరం పెన్ పవర్, ఏప్రిల్ 1 :** దేశంలో, రాష్ట్రాల్లో ఉన్నత న్యాయస్థానాల్లో రాజకీయ జోక్యం మితిమీరిందని కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి చింతామొహన్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే ఉన్నత న్యాయస్థానాల్లో ప్రస్తుతం బీజేపీ పాలన ల్లో రాజకీయ ప్రభావితానికి , ఒత్తిడిలకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక మంజీరా హోటల్లో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, దేశంలో కొలీజియం లో నిర్ణయాల మేరకు జరిగే జడ్జీలు నియామకంలో నేడు కొలీజియంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ లు జోక్యం చేసుకోవడాన్నీ ఆయన ఖండించారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు వర్తించమని తీర్పు ను ఆయన ఖండించారు. చారిత్రాతక తప్పిదాలను, సామాజిక అసమానతలను పరిగణన లోకి తీసుకోకుండా ఆ తీర్పును ఇవ్వడం రాజకీయ ప్రేరేపితమని వ్యాఖ్యానించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే దళిత క్రైస్తవులకు రాజ్యాంగ సవరణ చేసి దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు ఇస్తామని ఆయన తెలిపారు. 20 29 ఎన్నికల్లో అనంతరం దేశ పరిపాలన వ్యవస్థను ఒక దళిత నాయకుడు శాసిస్తారని జోస్యం చెప్పారు. దేశంలో మోడీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, జగన్ లు త్రీ ఇన్ వన్ గా త్రీ ఇన్ వన్ చట్రం లో ఉన్నారని విమర్శించారు. వీరు ఎవరికీ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమముఅవసరం లేదని, వారి రాజకీయ ప్రయోజనాలు, కార్పొరేట్ వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి ప్రాధాన్యత ఇస్తారన్నారు. దేశంలో నేటికీ దళితులు అంటరానితనంతో సవాళ్లను ఎదుర్కొంటున్నారన్నారు. యుద్ధ సమయంలో కృష్ణ గోదావరి బేసిన్ లో లభించే గ్యాస్ సరఫరా వ్యవస్థలో గుజరాత్, ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు ఎగుమతి చేయడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. హైదరాబాదు అభివృద్ధి లో జరిగిన లోపాలను చంద్రబాబు నాయుడు లక్షల కోట్ల పెట్టుబడులను అమరావతి లో కుమ్మరించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేసారు . రాజధాని అమరావతి కాదని కమ్మ రావతి ని రానున్న రోజుల్లో అధికారం మారితే రాజధాని మారుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జెడ్డా మోహన్ పాల్గొన్నారు.

## పట్టు కార్మికుల ధర్నా విరమణ.





**కలెక్టర్ హామీతో ముగింపు**

**చింతూరు, పెన్ పవర్ ఏప్రిల్ 1:** పెండింగ్ వేతనాలు, రైతుల బకాయిల చెల్లింపుల కోసం పట్టు పారిశ్రమ కార్మికులు, రైతులు చింతూరు ఐటిడిఏ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కలెక్టర్, ఐటిడిఏ పిఓ హామీతో విరమించబడింది. పట్టు పారిశ్రమ కార్మికులకు మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు, అలాగే పట్టు పండించిన రైతులకు రెండు సంవత్సరాలుగా రావాల్సిన సుమారు రూ. 1.47 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏడు గ్రామాలకు చెందిన కార్మికులు, రైతులు ఐటిడిఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు, రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం నినాదాలు చేశారు. అనంతరం ఐటిడిఏ పిఓ గ్రీవెన్స్ సమావేశం నుంచి బయటకు వచ్చి సమస్యలను విని, త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ కార్మికులు ధర్నా కొనసాగించడంతో పిఓ, కలెక్టర్తో ఫోన్లో చర్చించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సోమవారం ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు, రైతులు ధర్నాను విరమించారు. ఈ విషయాన్ని కొక్కెరపాటి రవీంద్ర తెలిపారు. కార్యక్రమంలో ఏడు గ్రామాలకు చెందిన పట్టు పారిశ్రమ కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఏ ఎస్ ఆర్ జిల్లా కలెక్టర్ ను సన్మానించిన ఎంపీడీవోలు, ఏబీఎఫ్ లు



**వై రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 1:** ఉమ్మడి ఏ ఎస్ ఆర్ జిల్లా కలెక్టర్గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఏఎస్ దినేష్ కుమార్ ను జిల్లా ఎంపీడీవోలు, ఏబీఎఫ్ లు ఘనంగా సన్మానించామని ఎంపీడీవో బాపన్న దొర తెలిపారు.

ఏ ఎస్ ఆర్ జిల్లా కలెక్టర్ గా ఏఎస్ దినేష్ కుమార్ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. ప్రభుత్వ పరంగా అధికారులకు ఎన్నో సూచనలు చేశారని తెలిపారు. దినేష్ కుమార్ ను చిరు జ్ఞాపిక తో సత్కరించడం జరిగిందని తెలిపారు. ఈ సత్కార కార్యక్రమంలో ఎంపీడీవోలు, నీతి అయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ( ఏ బి ఎఫ్) లు పాల్గొన్నారని బాపన్న దొర తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి. ఎంపీపీ సత్యనారాయణ.



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్1.**ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ అన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక సమావేశపు మందిరంలో బుధవారం నిర్వహించారు. ఎంపీడీవో జి రాజ్ మనోహర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎంపీపీ సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎండలు విపరీతంగా ఉండనున్న నేపథ్యంలో ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పశు, మనుషులకు త్రాగునీరు అందించే విషయంలో అశ్రద్ధ చేయొద్దని సూచించారు. అలాగే గ్రామాల్లో విద్యుత్ సంస్థ తలెత్తకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. పలు గ్రామాల్లో ప్రజలు బోర్ల పైనే ఆధారపడి ఉంటారు కాబట్టి విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడితే ఎన్నో సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్ లను సభ్యులు ఘనంగా సన్మానించారు. సర్పంచుల పదవీకాలం ముగిస్తున్న నేపథ్యంలో గ్రామాల అభివృద్ధికి వారి చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## వచ్చే పుష్కరాలకు అభివృద్ధి కమిటీ ఏర్పాటు జరగాలి

మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు యర్ర వేణు గోపాల్ విజ్ఞప్తి



**రాజమహేంద్రవరం ,పెన్ పవర్, ఏప్రిల్ 1** :వచ్చే గోదావరి పుష్కరాలకు రాజమహేంద్రవరం నగరం లో సమగ్ర అభివృద్ధి చెందాలంటే అభివృద్ధిని కాంక్షించే కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి ఏరా వేణుగోపాల రాయుడు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఆనం రోటరీ హాల్లో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఒకపక్క గోదావరి పుష్కరాలు సమీపిస్తున్నాయని ,మరోపక్క స్థానిక సంస్థల ఎన్నికలు జరగాల్సిన పరిస్థితుల్లో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవాలని సూచించారు. నగర అభివృద్ధి ని కాంక్షించే సమగ్ర ఆలోచన పరులతో కమిటీ వేయాలని ఆయన అన్నారు. గోదావరి పుష్కరాలు సమీప వస్తున్నప్పటికీ అధికార యంత్రాంగంలో చలనం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు.

# గుప్త నిధులు తవ్వకాలపై అపోహలకు గురికావద్దు

**అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి**




**గంగవరం, పెన్ పవర్ ,ఏప్రిల్ 1:**గుప్త నిధుల వేట క్షుద్ర పూజలు వంటి మూఢనమ్మకాలు ప్రచారాల పట్ల ప్రజలు అపోహలకు గురికా వద్దని అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి సూచించారు. బుధవారం మండలంలోని ఈ రామవరం లో గంగవరం ఎస్ఐ వెంకయ్య అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా గ్రామంలో గుప్త నిధుల కోసం క్షుద్ర పూజలు నిర్వహించారు అంటూ ప్రజలు గంగవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ నేపథ్యంలో సర్పంచ్ రామలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని పోలీసులకు అప్పగించిన నేపథ్యంలో మూఢనమ్మకాలపై ప్రజలను చైతన్యపరిచేందుకుగాను అవగాహన సదస్సు నిర్వహించారు. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న నేటి సమాజంలో ఇంకా గుప్త నిధులు వేట క్షుద్ర పూజలు వంటి మూఢనమ్మకాలను నమ్మవద్దని కొంతమంది కావాలని తప్పుడు ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడానికి ప్రయత్నిస్తారని అటువంటి ప్రచారాలను నమ్మవద్దన్నారు.

మూఢనమ్మకాల వల్ల వ్యక్తిగతంగా, సామాజికంగా కలిగే నష్టాలను వివరించి ప్రజలను అప్రమత్తం చేశారు.అదేవిధంగా గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం, రవాణా వల్ల కలిగే ప్రమాదాలను వివరించి, యువత వాటికి దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పిస్తూ, అనుమానాస్పద కాల్స్, మెసేజులు, లింకులు వస్తే స్పందించవద్దని, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.బాల్య వివాహాల నివారణపై ప్రత్యేకంగా చర్చిస్తూ, చట్టపరమైన చర్యల గురించి వివరించారు. చిన్నారుల భవిష్యత్తు కోసం బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామలక్ష్మి, గంగవరం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ - జి రామ్ జీ కింద 125 రోజుల ఉపాధి హామీ పనులు ప్రారంభం




**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 1:** గ్రామీణ ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "వికసిత్ భారత్ – జి రామ్ జీ" కార్యక్రమం కింద మర్రిపాలెం గ్రామంలో కొత్తగా జాబ్ కార్డులు పొందిన వారికి 125 రోజుల ఉపాధి హామీ పనులను బుధవారం నుంచి ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ పనికి హాజరై ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని, అలాగే గ్రామీణులకు ఆర్థిక భద్రత లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు.ఉపాధి హామీ పథకాన్ని సమర్థంగా వినియోగించుకుని గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మర్రిపాలెం పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, గ్రామ మేట్లు సత్తిబాబు, బుల్లబ్బాయి రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి చట్టబద్ధతపై ఎమ్మెల్యే శిరీషాదేవి హర్షం



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ఏప్రిల్ 1:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే 'ఏపీ పునర్విభజన చట్ట సవరణ బిల్లు–2026'ను లోక్‌సభ ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి మరియు లోక్‌సభ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి నిర్మాణానికి మార్గం సుగమమైందని, ఇది రాష్ట్ర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. అమరావతి భావితరాల అభివృద్ధికి కేంద్రబిందువుగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అమరావతి అంశంపై వైసీపీ వైఖరిని విమర్శిస్తూ, ప్రజల ఆకాంక్షే చివరికి విజయం సాధించిందన్నారు. ఈ బిల్లుతో రాజధాని విషయంలో నెలకొన్న అనిశ్చితికి ముగింపు పలికిందని తెలిపారు.

## ర్యాలి లో అయ్యప్ప స్వామి జన్మదినోత్సవాలు ఘనంగా



**ఆత్రేయపురం, పెన్ పవర్ ఏప్రిల్ 1:**కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని వెలిసిన హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి జన్మదినోత్సవ వేడుకలు బుధవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.

ఉదయం నుంచే అర్చకులు రఘు, ఫణి ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి స్వామివారిని అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ వేడుకల్లో ర్యాలి పరిసర గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణంలోభాగస్వాములయ్యారు.

కార్యక్రమం సందర్భంగా భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, ఆలయ నిర్వాహకులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## హెల్మెట్ వినియోగంపై వాహనదారులకు అవగాహన కల్పించిన ఎస్ఐ



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 1:** జగ్గంపేటలోని గోకవరం రోడ్డులో బుధవారం సాయంత్రం హెల్మెట్ వినియోగంపై ద్విచక్ర వాహనదారులకు జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను నిలుపుదల చేసి వారందరికీ హెల్మెట్ వినియోగం, దాని యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోతే జరిగే ప్రమాదాలను తెలియజేశారు.

## కూటమి పాలనలో అన్ని వర్గాలకు మేలు.



-భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు.

**కిర్లంపూడి, పెన్ పవర్,ఏప్రియల్ 01:**కూటమి పాలనలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని కిర్లంపూడి మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు అన్నారు. ప్రతినెలా క్రమం తప్పకుండా ఒకటవ తారీఖునే కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షుడు శరకణం రాజబాబు చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ వృద్ధులకు 4000,రూపాయలు,వికలాంగులకు 6000రూపాయలు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 10,000 రూపాయలు, మంచానికే పరిమితమైన వారికి 15.000 రూపాయలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.


## జనసైనికులు సమిష్టి గా ఉండాలి. ఇన్చార్జ్ సువర్ణ రాజు.



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 1.**జనసేన పార్టీ అభ్యున్నతికి జనసైనికులు సమిష్టిగా కృషి చేయాలనిఆ పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని చీపురు గూడెం గ్రామానికి చెందిన జన సైనికుడు తలంశెట్టి గణపతి గృహంలో జరిగిన శుభకార్యానికి సువర్ణ రాజు ఆ పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు. అనంతరం నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జన సైనికులు, వీర మహిళలు తెచ్చిన ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు. పార్టీ సభ్యత్వాలు ఆశించిన దాని కంటే ఎక్కువ నమోదు చేయించడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్లజర్ల మండల పార్టీ అధ్యక్షులు చోడసాని బాపిరాజు, కార్యదర్శి కొత్తపల్లి హరిబాబు, ఉన్నమట్ల సత్య కిరణ్, కౌలూరి సత్తిబాబు, పోసిన గణపతి, అక్కిశెట్టి సుధాకర్, కంబాల సత్తిబాబు, మద్దాల కాశీ విశ్వనాథ సనారి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సేవలో ఎమ్మెల్యే మద్దిపాటి.





**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 1.**నియోజకవర్గంలోని నల్లజర్ల మండల పరిధిలోని ప్రకాశరావుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు రోజులపాటు ఆలయం వద్ద వేద మంత్రాల నడుమ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జరిగిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు, గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు యద్దనపూడి బ్రహ్మ రాజులు హాజరయ్యారు. ఈ మహోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో వీరు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం జరిగిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## 95 శాతం ఇంటి పన్నులు వసూలు జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ రావు



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, ఏప్రిల్ 1:**అల్లూరి, పోలవరం జిల్లాల్లో 95 శాతం గ్రామాల్లో ఇంటి పన్నులు వసూలు చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ రావు బుధవారం తెలిపారు. రెండు జిల్లాల్లో మొత్తం 430 పంచాయతీలు ఉండగా 412 పంచాయతీల్లో రూ.12 కోట్లు పన్నులు వసూలు చేశామన్నారు. మిగిలిన గ్రామాల్లో 2 రోజుల్లో వసూళ్లు పూర్తి చేసి జిల్లాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఇంటి పన్ను వసూళ్లకు సిబ్బందిపై ఒత్తిళ్లు తీసుకురావడం జరిగిందని కానీ దీనివల్ల జిల్లాకు మంచి గుర్తింపు వచ్చిందని సహకరించిన సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.